Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 61

శుక్రవారం,
ఆగస్టు,11,2023

పేజీలు - 8 వెల- రూ 5 : 00

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఫాస్టాగ్... స్థానంలో మరో విధానం..!

న్యూఢిల్లీ, దేశంలోని జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద త్వరలో సరికొత్త కొత్త టోల్ వ్యవస్థను అమలు చేయనున్నట్టు కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ తె పారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ వ్యవస్థ స్థానంలో కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. రహదారులపై ఓపెన్ టోల్ సిస్టమ్ అమలును ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నూతన వ్యవస్థ ద్వారా సామర్థ్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు. కిలోమీటర్ల ఆధారంగా చ్లెంపులు చేయొచ్చని తె పారు. ఇది విజయవంతం అయితే వెంటనే అమల్లోకి తీసుకువస్తామని మంత్రి వెల్లడించారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే ప్రయాణికులు ఇకపై టోల్ ప్లాజాల వద్ద వెయిట్ చేయ్సన అవసరం ఉండదని చెప్పారు. గతంలో నగదు చ్లెంపులతో చాలా సమయం వృథా అయ్యేదని, ఫ తంగా వాహనాలు కిలోమీటర్ల మేరకు వేచి ఉండా ్స వచ్చేదన్నారు. దాని స్థానంలో ఫాస్టాగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. దీంతో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు వేచి ఉండే సమయాన్ని కేవలం 47 సెకన్లకు తగ్గించగ గామన్నారు. భవిష్యత్తులో ఆ సమయాన్ని 30 సెకన్ల కంటే తక్కువకు తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. ఉపగ్రహ, కెమెరాలు వంటి సాంకేతికతల ఆధారితంగా పనిచేసే ఈ నూతన టోల్ వ్యవస్థను ప్రస్తుతం ఢిల్లీ-మేరఠ్ ఎక్స్‌ప్రెస్‌వేలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నట్టు మంత్రి తె పారు.



జీహెచ్ఎంసీ పరిధిలో

## ఆరు విడతల్లో..

### డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు

హైదరాబాద్

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించడం లేదంటూ భాజపా నేత ఎన్.ఇంద్రసేనారెడ్డి 2021లో దాఖలు చేసిన పిల్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా రెండు పడకగదుల ఇళ్ల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదిక సమర్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,43,544 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపింది. ఇప్పటి వరకు 65,538 ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించామని, జీహెచ్ఎంసీ పరిధిలో 65,458 ఇళ్లను దశలవారీగా కేటాయిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలో సెప్టెంబరు మొదటి వారం నాటికి 12,275 ఇళ్లు కేటాయిస్తామని పేర్కొంది. ఆరు విడతల్లో జీహెచ్ఎంసీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తామని, నవంబరు మొదటి వారం నాటికి ఇళ్లన్నీ లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేసింది. ఇళ్ల నిర్మాణం పురోగతిపై నివేదిక సమర్పించేందుకు మరికొంత సమయం ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. దీంతో పిల్‌పై విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది.



## అందుకే మేం...

### దేశమంతా మీ వెంటే ఉంటే..

### కాంగ్రెస్‌ను చూసి భయమెందుకో?: అధిర్

# వాకౌట్ చేశాం..

### 'ఇండియా' కూటమి ఎంపీలు..

### మణిపూర్‌పై మాట్లాడతారని చూశాం: సుప్రియా సూలే

### మోదీలో నిరాశ, ఆందోళన కనిపించాయి: లలన్ సింగ్

***దిల్లీ: నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష కూటమి 'ఇండియా' ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో మూడురోజుల పాటు సుదీర్ఘ చర్చ కొనసాగిన విషయం తెలిసిందే. అయితే, చివరి రోజు ఈ తీర్మానానికి ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం ఇస్తూ ప్రసంగిస్తుండగా ఓటింగ్‌కు ముందే విపక్షాలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశాయి. తాము సభలో ఉన్నంతసేపు దాదాపు 1.45గంటల పాటు మోదీ చేసిన ప్రసంగమంతా విపక్ష కూటమిపై విరుచుకుపడటంపైనే తప్ప దేశంలోని ప్రధాన సమస్యలపై మాట్లాడలేదని.. అందువల్లే తాము వాకౌట్ చేయాల్సి వచ్చిందని పలువురు విపక్ష ఎంపీలు చెబుతున్నారు. వాకౌట్ చేసిన అనంతరం పలువురు విపక్ష ఎంపీలు చేసిన కామెంట్లు ఇవే.....***

ప్రధాని నరేంద్ర మోదీ మణిపూర్ అంశంపై మౌనం (నిరవ్)గానే ఉండిపో యారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత,కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధురి అన్నారు. మోదీ మౌనం వల్లే తాము వాకౌట్ చేయాల్సి వచ్చిందన్నారు. దేశమంతా మోదీ వెంటే ఉంటే మరి కాంగ్రెస్‌కు ఎందుకు భయపడుతున్నారు? అని ప్రశ్నించారు. దాదాపు 1.45 గంటల పాటు ప్రతిపక్షాలు చాలా అవమానాలు, దూషణలను విన్నాయని.. చాలా ఓపికతో వ్యవహరించాయని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు.

**మణిపూర్‌పై మాట్లాడతారని చూశాం.. సుప్రియా**


ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో దేశ ఆర్థిక వ్యవస్థ, ద్రోవ్యోల్బణం, నిరుద్యోగం, మణిపూర్ హింస, అక్కడి మహిళలపై అకృత్యాలపై మాట్లాడతారని ఎంతగానో ఎదురుచూశామని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అన్నారు. కానీ ఆయన చేసిన 90శాతం ప్రసంగం 'ఇండియా' కూటమి గురించే సాగిందని విమర్శించారు.

**మోదీలో నిరాశ, ఆందోళన కనిపించాయి: లలన్ సింగ్**

ప్రధాని మోదీ చేసిన ప్రసంగంలో నిరాశ, ఆందోళన కనిపించిందని జేడీయూ ఎంపీ లలన్ సింగ్ అన్నారు. కొత్త కూటమిపై ఆయన ఆందోళన చెందుతున్నారన్నారు. మే 3 నుంచి మండిపోతున్న మణిపూర్ అంశం గురించి ఆయన మాట్లాడలేదన్నారు. 1.45గంటల పాటు ఆయన ప్రసంగాన్ని విన్నామని.. కానీ మణిపూర్ గురించి ఒక్క మాట కూడా లేదన్నారు. ప్రసంగమంతా కొత్త కూటమి గురించే ఉందన్నారు.

**ఈ ప్రశ్నలకు సమాధానమేదీ.. గౌరవ్**

ఇండియా కూటమి తరఫున తాను ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చకు సమాధానంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన రెండు గంటల ప్రసంగంలో ప్రధాన ప్రశ్నలకు సమాధానం రాలేదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గగోయ్ అన్నారు. అందుకే మణిపూర్ ప్రజల పట్ల తమ బాధ్యతను దృష్టిలో ఉంచుకొని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ వాకౌట్ చేశాయన్నారు. "అనేక రోజుల పాటు పోరాటాలు,ఎన్నో ఇబ్బందుల తర్వాత చివరకు ప్రధాని పార్లమెంట్‌లో మాట్లాడటం చూశాం. తన బాధ్యతల నుంచి ప్రధాని పారిపోతున్నారు. ఆయనముందు మూడు స్పష్టమైన ప్రశ్నలు ఉన్నాయి. మణిపూర్‌లో పర్యటించడానికి మోదీ ఎందుకు మొండిగా వ్యవహరిస్తున్నారు? మణిపూర్ సీఎంను ఎందుకు తొలగించడంలేదు? మణిపూర్ హింసపై ఎందుకు మౌనం వహిస్తున్నారు? శాంతి కోసం ఎందుకు విజ్ఞప్తి చేయలేదు? రెండు గంటల ప్రసంగంలో మణిపూర్ ఎలాంటి న్యాయం కనబడలేదు. మణిపూర్‌లో డబుల్‌ఇంజిన్ ప్రభుత్వం వైఫల్యానికి మోదీ బాధ్యత తీసుకోకపోవడం దురదృష్టకరం. అక్కడ అనేకమంది మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. రాష్ట్రం చీలిపోయింది. 60వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.. సామాన్యుల చేతుల్లోకి ఏకే47లు చేరాయి. రగులుతోన్నమణిపూర్‌కు ఎప్పుడు వెళ్తారో కూడా ప్రధాని చెప్పలేదు. కనీసం శాశ్వత పరిష్కారం చూపించలేదు. మణిపూర్‌లో శాంతిస్థాపనకు రోడ్‌మ్యాప్ కూడా లేదు. మోదీ ప్రసంగం పట్ల మణిపూర్ రాష్ట్రమంతా తీవ్ర అసంతృప్తితో,విచారంతో ఉంది. అందుకే ఇండియా కూటమి వాకౌట్‌చేసింది" అన్నారు.



తెలంగాణలో యాసంగి ధాన్యం

## బహిరంగ వేలం..

### ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

హైదరాబాద్,

రాష్ట్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది వర్షాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి రైస్ మిల్లుల్లో ధాన్యం నిల్వలు భారీగా పేరుకుపోయాయి. సీఎంఆర్ డెలివ రీ, ధాన్యం మిల్లింగ్‌పై సమీక్ష అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. వేలం ప్రక్రియ కోసం రాష్ట్ర స్థాయి కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరించనున్నారు. సభ్యులుగా పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి, సీఎంఓ కార్యదర్శి, టీఎస్ఐఐసీ ఎండీ, పౌరసరఫరాలశాఖ కమిషనర్ ఉంటారు. రాష్ట్రంలోఎంత ధాన్యం నిల్వ ఉందో పరిశీలించి రాష్ట్ర స్థాయి కమిటీ ధర నిర్ణయించనుంది. ఈమేరకు రాష్ట్రప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలం గాణ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలో గడిచిన రెండు సీజన్లకు సంబంధించి కోటి టన్నుల కుపైగా ధాన్యం నిల్వలున్నాయి.

## 48 ఎకరాల భూమిని...

# మెట్రో డిపో కోసం అప్పగించాలి

### మెట్రో విస్తరణపై మంత్రి కేటీఆర్ కీలక ఆదేశాలు



హైదరాబాద్,

మెట్రో రైలును భారీగా విస్తరించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు వేగంగా పనులు చేపట్టాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అధికారులను ఆదేశించారు. మెట్రో రైల్ మాస్టర్ ప్లాన్, ఎయిర్ పోర్టు మెట్రో వ్యవస్థపైన మంత్రి కేటీఆర్ మెట్రో రైల్‌భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిం చారు. ఎయిర్ పోర్టు మెట్రో ఎక్స్‌ప్రెస్‌వే పై ప్రత్యేకంగా చర్చించి.. ఇందుకోసం అవసరమైన 48 ఎకరాల భూమిని మెట్రో డిపో కోసం అప్పగించాలని జీఎం ఆర్ అధికారులను మంత్రి ఆదేశించారు. హైదరా బాద్ భవిష్యత్తు కోసం భారీగా మెట్రో విస్తరణ అ వసరమని.. నగరంలో రద్దీ, కాలుష్యం తగ్గేలా మెట్రో విస్తరణ చేస్తామన్నారు. మెట్రో రైల్ విస్తరించే కార్యక్ర మాల ప్రణాళికలను సిద్ధం చేస్తూనే.. ప్రస్తుతం మెట్రో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కారిడార్లలో మరిన్ని అ దనపు కోచ్‌లని పెంచాలని కేటీఆర్‌సూచించారు. మె ట్రో లాస్ట్ మైల్ కనెక్టివిటీ పైన దృష్టి సారించి మరిన్ని ఫీడర్ సర్వీస్‌లను ప్రారంభిస్తే మెట్రోసామర్థ్యాన్ని రెట్టిం పుచేసేందుకు అవకాశాలు ఉ న్నాయన్నారు. ప్రజార వాణా వ్యవస్థను బలోపేతం చేయడంతో నగరానికి మరిన్ని భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం కూడా ఉంటుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. తాజాగా మెట్రో లైన్‌ని భారీగా విస్తరించాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆయా మార్గాల్లో వెంటనే అవసర మైన సర్వే చేపట్టి ప్రాథమిక రిపోర్టులను, తర్వాత డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులను సిద్ధం చేయాలన్నారు. మెట్రో విస్తరణ కోసం అవసరమైన నిధుల సేకరణకు ఉన్న అవకాశాలను వేగంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ఆర్థిక, పురపాలక శాఖ అధికారులకు కేటీఆర్ సూచించారు.

## పాలమూరుకు పర్యావరణ అనుమతులు.. కేసీఆర్ సాధించిన మరో విజయం: హరీశ్‌రావు



హైదరాబాద్,

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు మంజూరయ్యాయని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు తెలిపారు. "కుట్రలను ఛేదించి.. కేసులను అధిగమించి.. దశాబ్దాలుగా అన్యాయానికి, వివక్షకు గురైన పాలమూరుకు కృష్ణమ్మ పరుగు పరుగున రానుంది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు సాధించ డం సీఎం కేసీఆర్ సాధించిన మరో అపూర్వ, చారిత్రాత్మ క విజయం. ఆయన మొక్కవోని దీక్షకు,ప్రభుత్వ పట్టు విడవని ప్రయత్నం తోడై సాధించిన పలితమిది. పాల మూరు బిడ్డల దశాబ్దాల కల సాకారమైన సందర్భం. మా టల్లో వర్ణించలేని మధుర ఘట్టం. పాలమూరు బీళ్ల దా హర్తిని తీర్చే ... ప్రజల తలరాతను మార్చే ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు రావడం అపూర్వ ఆనందాన్ని కలిగిస్తోంది" అని హరీశ్‌రావు తెలిపారు.

### గ్రూప్-2 అభ్యర్థులపై..


# స్వల్ప లాఠీఛార్జ్..

### నాంపల్లిలో ఉద్రిక్తత



హైదరాబాద్, : గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద సుమారు 2 వేల మంది అభ్యర్థులు ఆందోళనకు దిగారు. పోలీసులు వారికి సాయంత్రం 3 గంటల వరకు నిరసన వ్యక్తం చేసేందుకు అనుమతిచ్చారు. సమయం ముగిసినప్పటికీ అభ్యర్థులు ఆందోళన కొనసాగించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. నిరసన వ్యక్తం చేస్తున్న వారిలో కొందరిని అరెస్టు చేసి.. మైదానం నుంచి అభ్యర్థులను ఖాళీ చేయించారు. ఈ క్రమంలో స్వల్ప లాఠీఛార్జ్ జరిగింది. అభ్యర్థులంతా ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో నాంపల్లిలోని టీఎస్‌పీఎస్సీ కార్యాలయం వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

## ప్రజానాడి




## కరెంటు తీగలు పట్టుకొని చూడు..

### 24 గంటల కరెంట్? వస్తుందో రాదో తెలుస్తుంది: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,

పార్లమెంట్‌లో ఇవ్వాల బండి సంజయ్ విపరీతమైన అబద్ధాలు మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. జాతీయ హెూదా ఇవ్వలేదు. మధ్యప్రదేశ్‌లో ఉన్న ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇచ్చారు. ఆ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నాయని చెప్పి రూ. 22 వేల కోట్లు ఇచ్చారు. కానీ, తెలంగాణకు ఇవ్వలేదు. నిన్న కేంద్ర మంత్రి నిషికాంత్ దూబే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 86 వేల కోట్లు ఇచ్చామని అబద్ధాలు మాట్లాడారు. ఇవాళ కొనసాగింపుగా బండి సంజయ్ అదే మాట్లాడిండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా పర్సనల్‌గా మా నాయకుడిని బండి సంజయ్? తిట్టిండు.. అది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే ను కలిసిన జగిత్యాల జిల్లా జంగమ సమాజ కార్యవర్గ సభ్యులు



**జగిత్యాల జగిత్యాల 10 (ప్రజామంటలు):**

జిల్లాలో 80 జంగమ సమాజ కుటుంబ సభ్యులు ఉన్నారని ప్రతినెల సంఘ సమావేశం జరుపుకుంటామని జంగమ సమాజానికి జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థలాన్ని మంజూరు చేయాలని, అదేవిధంగా సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల జిల్లా జంగమ సమాజం కార్యవర్గ సభ్యులు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కే. జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గంటి మఠం నిరంజన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏనుగు ఈశ్వర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పరామర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, నోముల బిక్షపతి, బొల్లంపల్లి శ్యామ్ తదితర బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఫ్యాషన్,ఫ్రెషర్స్ డే వేడుకలు




**జగిత్యాల జగిత్యాల 10 (ప్రజామంటలు)**

పట్టణము లోని ఫంక్షన్ హాల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాల ప్యాషన్ (ఫ్రెషర్స్ డే) ఉత్సవాలలో పాల్గొని,ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు మెమెంటోల ప్రదానం చేసి,విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే ను కళాశాల యాజమాన్యం, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఛైర్మెన్ నరేందర్ రెడ్డి, నాయకులు దావా సురేష్, చెట్ పల్లి సుధాకర్, కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపల్ రజినీ, వైస్ ప్రిన్సిపాల్ ముజీబ్, ఉజ్వల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉమెన్స్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)**

పట్టణంలో గొల్లపల్లి రోడ్డులో ఎస్సీ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం భోజనం, విద్య, ఇతర మౌలిక వసతుల పట్ల విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే,డ్రైనేజీ సమస్య విషయంలో పి.ఆర్ అధికారులను ఎస్టిమేట్ చేయాలని, డైనింగ్ హాల్ విషయం లో పలు సూచనలు చేసి, కళాశాల లో వివిధ కోర్సులో విద్యార్థుల ఖాళీలు తెలపాలని,50 శాతం స్థానికత పాటించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెంట నాయకులు దావ సురేష్, చెట్ పల్లి సుధాకర్, ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కార్మికశక్తి బీడివర్కర్స్ జిల్లా కార్యదర్శిగా బొల్లి అశోక్

**జగిత్యాల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)**

కార్మిక శక్తి బీడి వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా బొల్లి అశోక్ నియమితులయ్యారు.



బుధవారం ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంగం స్వామి నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు విరభత్తిని మల్లేశం ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టామన్నారు. కార్మికులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ పూర్తి సహకారాలు అందించాలని స్వామి సూచించారు. తన నియామకానికి కృషిచేసిన ప్రతిఒక్కరికి బొల్లి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ల అశోక్ తోపాటు పలువురు ఉన్నారు.

## బంజారాల బ్రతుకులు మారాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

### - మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి ఆగస్టు 10 (ప్రజామంటలు)**

గిరిజన తండాలు, వారి బ్రతుకులు మారి, అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న – గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం భీమదేవరపల్లి మండలం వీర్లగడ్డ తండా, ఇచ్చులపల్లేలో పర్యటించారు. మాజీ ఎమ్మెల్యేకు తండా మహిళలు లంబాడా నృత్యాలతో పాటలు పాడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల కలల సాకారం కావాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చులపల్లి గ్రామస్తులు వారి ఊరికి రోడ్డు కావాలని కోరగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే ఊరికి రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు. ఏక కాలంలో రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తాం అని, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటుగా మాజీ పిసిసి సభ్యులు చిట్టెంపల్లి ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం, చీకట్ల రాజయ్య, పోచంపల్లి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్, కన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు చందర్, నాయకులు గుగులోతు రమేష్, బాషా, గణేష్, భిక్షపతి, తిరుపతి, పాతపెల్లి సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**జగిత్యాల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)**

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ హైదరాబాదులో నిర్వహించిన ఆందోళనలో ఏఐఎస్ఎఫ్ నాయకుల పై చేయి చేసుకున్న డిసిపి ని సస్పెండ్ చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ....అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇటీవల కాలంలో విద్యార్థి సంఘాలు మీడియా విద్యాలయాల్లోకి రావద్దంటూ ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ సెక్రటేరియట్ ముట్టడి తలపెట్టి ముందుకు సాగుతున్న సందర్భంలో విద్యార్థి నాయకులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్ మరియు రాష్ట్ర నాయకులపై బూతు మాటలతో, పిడుగుద్దలతో గుద్దుతూ సెక్రటేరియట్ వద్దకు మీరు రావద్దు అంటూ మీడియా ఉ oదన్న విచక్షణ కూడా లేకుండా ఆగ్రహంతో ఊగిపోతూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని, మానవ హక్కులను తుంగలో తొక్కి, ఫ్రెండ్లీ పోలీసులను గాలికి వదిలేసి అకారణంగా అన్యాయంగా విద్యార్థి నాయకులను పై దాడి చేయడం సిగ్గుచేటని ఈ దాడికి పాల్పడిన




డీసీపీ వెంకటేశ్వరరావును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేకుంటే హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ ని సంప్రదిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సహాయ కార్యదర్శి పవన్, నాయకులు గణేష్, మహేందర్, అఖిల్, రాహుల్, జస్వంత్, అభిరామ్, మధు, వినోద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తా : ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)**

సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని.. ఉపాధ్యాయుల వెంట ఉంటానని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం తప్పక ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినిపెల్లి ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు, రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, రొట్టె శ్రీనివాస్, లింబగిరి స్వామి, మైపాల్ రెడ్డి లు పాల్గొనగా జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టీజీవో అధ్యక్షులు రంగుల సంతోష్ కుమార్, ఎంపీ వల సంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరు రవిబాబు, పెన్షన్ల సంఘం నాయకులు కొల్చాల రవీందర్, అశోక్ రావు, తదితరులు సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. జిల్లా నాయకులు జీవి రామకృష్ణ. రాజేందర్, రఘునందన్, రమేష్. శ్రీనివాసరావు రజనీకాంత్, లింగారెడ్డి, శివప్రసాద్, నాంపల్లి మల్లేశం, శ్రీనివాస్, నర్సాగౌడ్, మల్లారెడ్డి, రాజేందర్రావ్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




**జనగామ ఆగస్ట్ 10 (ప్రజామంటలు)**

రెండు దశాబ్దాలుగా జనగామ ప్రాంతంలో విశేషరీతిలో సమాజ సేవ చేస్తున్న లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం 22వ కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు లయన్ ఎలికట్టే నరేందర్ అధ్యక్షతన స్థానిక కెమిస్ట్ భవన్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశు రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... లయన్స్ సేవలు అధికంగా పెంచాలనే మన లక్ష్యం నెరవేరాలంటే నూతన సభ్యులను కూడా అధిక సంఖ్యలో ఆహ్వానించాలని, ప్రతి క్లబ్ సభ్యుల సంఖ్య గుపెంచాలని మిలీనియం సభ్యులను కోరారు. ఇట్టి కార్యక్రమానికి లయన్స్ జిల్లా 320 ఎఫ్, సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ డాక్టర్ కె. చంద్ర శేఖర్ ఆర్య నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ అధ్యక్షునిగా కామిని శ్రీనివాస్ బాబు, కార్యదర్శి గా గాదె వెంకటేశ్వర్లు, కోశాధికారిగా జిల్లా శ్రీనివాస్, ఇతర కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడు కామిని శ్రీనివాస్ బాబు మాట్లాడుచూ మిలీనియం క్లబ్ సేవలను ఇంకా విస్తరిస్తూ జిల్లాలో ముందుండే విదంగా సభ్యుల సహకారంతో సేవ కార్యక్రమాలు చేస్తామని అన్నారు. పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ లవకుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సి ఎహ్ . వెంకట రమణా రెడ్డి, కె. రాజశేఖర్ రెడ్డి , వి. ప్రసాదరావు, కొర్రెముల యాదగిరి, జి . ప్రమోద్ గుప్త, కృష్ణాజీవన్ బజాజ్, తీగల సిద్దినల్లయ్య, జైనా రమేశ్, వివిధ క్లబ్ ల నుండి వచ్చిన లయన్ పెద్దలు మరియు మిత్రులు నూతన కార్యవగానికి అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ ఛైర్మెన్ లు లయన్ ఏనుగు నర్సి రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, దోర్నాల వెనటేశ్వర్లు, పూర్వ జోన్ చైర్మెన్లు, పూర్వ అధ్యక్షులు, కర్రె కృష్ణ, ఎం. అశోక్ కుమార్, రంగరాజు ప్రవీణ్ కుమార్, యత వెంకటేశ్వర్లు, మిణుకూరి మఃన్దెర్ రెడ్డి, బైరు వెంక టేశ్వర్లు, లయన్ లేడీస్ కామిని లలిత, అనిత విజయ, మాధవి సంధ్య రాణి, బాల హంస, సభ్యులు గాదె నర్సింహులు, గాదె ఉమాకార్, నాగరాజు, కోడం శ్రీనివాస్, దాసరి సుమన్, వేణు గోపాల్, బాలుడే మల్లేశం, పూర్ణ చందర్, గార్దాన్ నరేందర్, యాదగిరి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి మండల యూత్ కన్వీనర్ గా కొమ్మిడి మహిపాల్ రెడ్డి



**ఎల్కతుర్తి ఆగస్ట్ 10 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండలలోని దామెర గ్రామానికి చెందిన కొమ్మిడి మహిపాల్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ కన్వీనర్ గా హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ గారు మండల విస్తృతస్థాయి సమావేశంలో నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల యూత్ కన్వీనర్ గా నియమించినందుకు వొడితల సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన ఈ బాధ్యతతో యువకులను ఐక్యం చేసి బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేస్తున్నాని తెలిపారు. నా యొక్క నియమాకానికి సహకరించిన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ లారీ తగిలి తెగిపడ్డ విద్యుత్ వైర్లు భయాందోళనలో దామెర గ్రామ ప్రజలు




**ఎల్కతుర్తి ఆగస్ట్ 10 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో భారీ ఎత్తయిన లారీ తగిలి ఇంటి విద్యుత్ సర్వీస్ వైర్లు తెగిపడ్డాయి. తెగిన వైర్లకు విద్యుత్ ఉన్నది కొంచంలో డ్రైవర్ చాకచక్యంగా ప్రమాదం నుండి బయటపడ్డాడు. గ్రామస్థులు వెంటనే లైన్ మెన్ బాలరాజు కు సమాచారం ఇవ్వగా సబ్ స్టేషన్ కు విషయం తెలిపి కరెంట్ సరఫరా నిలిపి వేశారు. కాసేపు గ్రామస్థులు తెగిన విద్యుత్ వైర్లను చూసి భయాందోళనకు గురయ్యారు. లైన్ మెన్ వైర్లు సవరించి లారీని పంపాడు. విజయవాడ నుండి ఆర్మూర్ కు వెళ్తున్నలారీ.

## జెఎస్ఆర్ ఆధ్వర్యంలో ఈటెలను కలిసిన మండల అధ్యక్షులు



**భీమదేవరపల్లి ఆగస్టు 10 (ప్రజామంటలు)**

బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈటెల రాజేందర్ కలిసిన వారిలో హుస్నాబాద్ మండలం అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు, కోహెడ మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం, చిగురుమామిడి మండల అధ్యక్షులు దుద్దెల లక్ష్మి నారాయణ, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్విరాజ్ గౌడ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి పాల్గొన్నారు.

## ఏఎన్ఎం లను వెంటనే రెగ్యులరైజ్ చేసి సమ్మె ఆపాలి : మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి



**జనగామ ఆగస్ట్ 10 (ప్రజామంటలు)**

రాష్ట్ర వ్యాప్తంగా ఏఎన్ఎంలు కాంటాక్ట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని వెంటనే రెగ్యులర్ అయి ఇచ్చేసి సమ్మెను తక్షణం విరమింపచేయాలని సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ శాసనసభ్యులు సిహెచ్ రాజారెడ్డి అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఎన్ఎం లు చేస్తున్న ధర్నాకు ఏటిసి ఆధ్వర్యంలో నాయకులు సంఘీభావము ప్రకటించి వారికి మద్దతు తెలుపుతూ ధర్నా నుద్దేశించి రాజారెడ్డి మాట్లాడుతూ.... అనునిత్యం రాత్రి పగలనక ప్రజల ఏఎన్ఎం లను వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాలని, వారి సేవలను గుర్తించి రెగ్యులరై చూసి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు వెంటనే జక్యం చేసుకొని చర్చలకు పిలిచి సమస్యలన్నింటిని పరిష్కరించడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చించి వెంటనే వారిని రెగ్యులర్ చేయించడానికి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి విన్నవించాలని విజ్ఞప్తి చేశారు.న్యాయమైన పోరాటానికి ఏఐటిసి సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తోడుగా ఉంటామని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, అధ్యక్షులు కేమిడి మల్లయ్య, హమాలీ యూనియన్ నాయకులు చామకూర యాకూబ్, దాయ నగేష్, కొలనుకొండ నాగరాజు సంఘీభావం ప్రకటించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా కొమ్మూరి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు



జనగామ ఆగస్టు 10 (ప్రజామంటలు)

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి నియమించిన సందర్భంగా లింగాల గణపురం మండల కేంద్రంలో బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంచుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఏఐసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య, లింగాల గణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, ఓబిసి సెల్ మండల ప్రెసిడెంట్ బర్ల కుమార్, లింగాల గణపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాజ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నీల మోహన్, కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం ఉపేందర్, యూత్ అధ్యక్షులు ఆనంద్, యూత్ నాయకులు గోలకొండ నాగరాజు, ఉప్పలయ్య, రాజు, నరసింహులు, బీములు, సత్తయ్య, లింగరాజు, ఉప సర్పంచ్ కెమిడి కొమరయ్య, అశోక్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



జగిత్యాల నూతన కలెక్టరేట్ ఆవరణలో జగిత్యాల జిల్లా, మండల పరిషత్ స్కూల్ స్వీపర్ లను రెగ్యులర్ చేయాలని, ఆశావర్కర్లకు పనికి తగ్గ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని కోరగా సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. వెంట బిఆర్ఎస్ నాయకులు దావ సురేష్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

### - తపస్ జిల్లా స్థాయి ధర్నాలో ఎమ్మెల్సీ టీజీవన్ రెడ్డి




జగిత్యాల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెర వేర్చాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు.. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. 317 జీవోను పునః పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. సిపీ ఎస్ విధానాన్ని రద్దు చేయాలని కాలానుగుణంగా ఉపాధ్యాయుల ఉద్యోగులకు ఇచ్చే పిఆర్ సి కమిటీ వేయాలని ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లోపభూయిష్టంగా ఉన్న జోనల్ విధానాన్ని సవరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు.

## షిరిడి సాయి మందిరంలో ఘనంగా మూలమూర్తికి అభిషేకాలు



జగిత్యాల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

శిరిడి సాయి మందిరంలో అధిక ఆషాడ మాస చివరి గురువారం స్వామికి అభిషేకం చేసి సత్సంగం నిర్వహించారు. ఇందులో ఆలయ కార్యవర్గ సభ్యులతో పాటు భక్తులు మాతలు పాల్గొని భజనలు చేశారు. అనంతరం భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు .మధ్యాహ్నం భోజనం, భక్తులందరికీ ఏర్పాటు చేశారు. సాయంత్రం పల్లకి సేవ కార్యక్రమం జరిగింది. ఒకవైపు బాబాకు అభిషేకం చేస్తుంటే మరో వైపు విష్ణు సహస్రనామ పారాయణం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మార కైలాసం, రామకృష్ణారావు ,మారుతీ రావు, సత్సంగ్ సభ్యులు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, గుడికందుల వెంకన్న రమేష్ రెడ్డి ,సందీప్, వెంకట సాయి, ఆలయ అర్చకులు వేణుగోపాల చారి, మాతలు, భక్తులు, సత్సంగ్ సభ్యులు పాల్గొన్నారు. ప్రతి గురువారం సత్సంగ్ నడుస్తుందని, సత్సంగ్ కు వచ్చిన భక్తులందరికీ అల్పాహారం భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయండి జిల్లా మహాసభ కరపత్రం విడుదల




హనుమకొండ ఆగస్టు 10 (ప్రజామంటలు)

సెప్టెంబరు 4, 5 తేదీలలో హనుమకొండలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హన్మకొండ రెండవ జిల్లా మాస సభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గురువారం రోజున ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో విద్యార్థులతో కలిసి జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ%ॐ%. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. దాదాపు తెలంగాణ రాష్ట్రంలో ఐదువేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలకు కూడా సొంత భవనాలు లేవన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ మహాసభకు విద్యార్థులు, యువకులు ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యురాలు మయూరి, వినయ్, సందీప్, శివ, సంపత్, రెహనా, రాజ్ కుమార్, సాయి, సలీం, ఉదయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ

జనగామ ఆగస్టు 10 (ప్రజామంటలు)




జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులుగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా గురువారం కొమ్మూరి క్యాంపు కార్యాలయం నుంచి జనగామ జిల్లా కేంద్రం ఆర్టీసి చౌరస్తా వరకు బైక్ పై ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్ పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడత రవి యాదవ్, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, వంగాల మల్లారెడ్డి, బనుక శివరాజ్ యాదవ్, మోటే శ్రీనివాస్, అల్లం ప్రదీప్ రెడ్డి, లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు, పిట్టల సతీష్, దూడల సిద్దయ్య, పట్టూరి శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, చిర్ర సత్యనారాయణ రెడ్డి, బైరగోని చంద్రం, బక్క శ్రీనివాస్, దాసరి క్రాంతి, వంగాల కళ్యాణి, సిద్దేంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, పెద్ద పహాడ్ గ్రామ సర్పంచ్ శ్రీలత, సుంకరి నిర్మల, బిర్రు సత్యనారాయణ, వేముల మల్లేష్, ఎనగందుల వెంకటేష్, గజె అనిల్ ముదిరాజ్, తాటి కనుకస్వామి, గందమల్ల కమలాకర్, ప్రకాష్ యాదవ్, బక్క ప్రవర్దన్, గాజుల రాజు, కన్నెబోయిన గూడెం మాజీ సర్పంచ్ లక్ష్మి, చేనోజు విజయ లక్ష్మి, మునిబేగం, కుకట్ల సుజాత, శామల శీలం, కొండల్ రెడ్డి, సంకిటి యాదగిరి, యండి ఇస్మాయిల్, ఎదునూరి యాదగిరి, నిడిగొండ ముచ్చాలు, లింగాల రాజిరెడ్డి, రఘు గౌడ్, రచ్చ సత్యనారాయణ, బుర్ర కర్ణాకర్, బస్వాగాని మల్లేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర : డా. బోగ శ్రావణి



జగిత్యాల ఆగస్టు 10 (ప్రజామంటలు)

తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ మరియు విద్యారంగ సమస్యల పరిష్కారానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమం లో పాల్గొని సంఘీభావం తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం ఓపిఎస్ ను పునరుద్ధరించాలి. జిఓ 317 ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు అవకాశం కల్పించాలి. ప్రతి పాఠశాలకు స్కావెంజర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు మరియు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ హటావ్ దేశ్ కో బచావ్ ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపు మేరకు జనగామలో మహాధర్నా

జనగామ ఆగస్టు 10 (ప్రజామంటలు)




బీజేపీ హటావ్ దేశ్ కో బచావ్ ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపు మేరకు జనగామలో మహాధర్నా గురువారం నిర్వహించారు. సిపిఐ పార్టీ కార్యాలయం నుండి ఆర్టీసీ చౌరస్తా వరకు భారీ ప్రదర్శన కొనసాగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కేమిడి మల్లయ్య అధ్యక్షతన వహించగా ముఖ్య అతిధిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేఖ విధానాలు నిరసిస్తూ ఏఐటీయూసీ పిలుపు మేరకు ప్రదర్శన చేపట్టామన్నారు. కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తూ జాతీయ సహజ వనరులు డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, ఉక్కు కర్మాగారాలు ప్రభుత్వ రంగ సంస్థలును స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందని అన్నారు. పార్లమెంటులో మూడు రైతాంగ వ్యతిరేఖ చట్టాలను రద్దు చేసి ఒక సంవత్సరం పాటు సాగిన కార్మిక, కర్షక, ప్రజల ఉద్యమంలో ఆ చట్టాలను ఉపసంహరించినుకున్నది కానీ ఇప్పటి వరకు కనీస మద్దతు ధర హామీని అమలు చేయలేదన్నారు. నల్ల డబ్బును సంవత్సమునకు 1 కోటి ఉద్యోగాలు బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు చేయక పొగ ప్రశ్నించే గొంతులను నొక్కడం జైల్లో పెట్టడం పౌరుల ప్రాథమిక హక్కులను పాతరేస్తూ కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రభుత్వ పాలన సాగిస్తునందున నేడు క్విట్ ఇండియాలో ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని కార్మికులను ఆకుల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో మోటె శ్రీశైలం, చామకూర యాకుబ్, గుడెల్లి రాజు, మారోజు మల్లేష్, గోట్టేటి రాజు, గోలకొండ రాజు, భుమండ్ల ఐలయ్య, కొమ్ము ఎల్లయ్య, నర్సయ్య, దాయ నగేష్, జయ యాదగిరి పాల్గొన్నారు.

## 3వ, 4వ వార్డులలో ఎమ్మెల్యే పర్యటన



జగిత్యాల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

పట్టణంలో 3వ,4వ వార్డులలో మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా వార్డులలో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎల్ఈడి వ్యాన్ ద్వారా చూపిస్తూ పథకాలు వివరిస్తూ వార్డులో పర్యటించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు....

**ఎమ్మెల్యే మాట్లాడుతూ**

3,4 వార్డులలో 1000 మందికి 2 వేల చొప్పున ఆసరా పెన్షన్ అందుతున్నాయి అని అన్నారు. రెండు వార్డులలో కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 170 మంది లబ్ది పొందారు అని అన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్నాం అని అన్నారు.ప్రజలను నేరుగా కలవడం ద్వారా సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసే అవకాశం దొరుకుతుంది అని అన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం అని అన్నారు. రెండు వార్డులో దాదాపు 2 కోట్ల పైన అభివృద్ధి పనులు చేశామని, శంకర్ ఘాట్ ను అభివ్రుది చేయటం వల్ల పేద మధ్యతరగతి వారికి అందరికీ ఉపయోగంగా ఉంది అని అన్నారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ క్యాదాసు నవీన్ పట్టణ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇంటర్వ్యూలు



భీమదేవరపల్లి ఆగస్టు 10 (ప్రజామంటలు)

దివ్యాంగుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రుణాల కోసం దివ్యాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఒక యూనిట్ కోసం 21 మంది ఇంటర్వ్యూలో పాల్గొన్న వారి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, ఎస్బిఐ మేనేజర్ బి. నాగరాజు, సిడిపిఓ శిరీష, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సుశీల, అనిత పాల్గొన్నారు.

## సిలిండర్ లీక్ అయి అగ్ని ప్రమాదం



కోరుట్ల రూరల్ ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

కోరుట్ల మండలం వెంకటపూర్ గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలెండర్ లీక్ అయి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వివరాల్లోకి వెళితే కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్న చెట్ పెల్లి వెంకటేశం భార్య రాజమణి అనే మహిళ గురువారం ఉదయం వంట చేస్తున్న సమయంలో గ్యాస్ లీక్ అయి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. దీంతో ఆమె బయటకు పరుగులు తీశారు. సిలిండర్ లోనుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పాటు ఇంటిలోని సామాగ్రి ఫ్రిజ్, కుక్కర్, ఫ్యాన్ పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.

## మాజీ సైనికుని సత్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి



జగిత్యాల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

ఆజాది కా అమృతోత్సవంలో భాగంగా ఆగష్టు 09 నుండి 30 వరకు "నా మట్టి నా దేశం" కార్యక్రమం నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కేంద్ర శాఖ నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ధైర్యవంతులను/ వీరులను స్మరించుకుంటు జగిత్యాల పట్టణానికి మాజీ సైనికులు తోకల రవి ని సత్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్, యువ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మండల పాస్టర్స్ నూతన కమిటీ



జనగామ ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

జనగామ జిల్లా కేంద్రంలోని క్రైస్ట్ ఫర్ ఆల్ చర్చి సంజయ్ నగర్లో గురువారం జనగామ జిల్లా పాస్టర్స్ ల సమక్షంలో జనగామ మండల పాస్టర్స్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ నూతన కమిటీ ప్రెసిడెంట్ గా సిహెచ్ ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ గా టి. శాంసన్, సెక్రెటరీగా సామ్యూల్ కర్ణాకర్, జాయింట్ సెక్రెటరీగా ఎస్. గిఫ్ట్ సన్ డేవిడ్, ట్రెజరర్ గా రవి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ గా వి. మోషే, కే మార్టిన్, కే. ఏలియా, జి. నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. గత కమిటీ వారితో కలిసి కట్టుగా దేవుని పరిచర్యలో కలిసికట్టుగా పని చేస్తామని నిబంధన చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక చేయబడిన కమిటీ సభ్యులు మండల పాస్టర్స్ సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

## ముదిరాజ్ లను నిర్లక్ష్యం చేయడం తగదు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

సికింద్రాబాద్ ఆగస్ట్ 10 ( ప్రజామంటలు)

ముదిరాజ్ ల చిరకాల డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని తాము ఎంతో కాలంగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి అధ్యక్షులు అల్లం దుర్గం సురేశ్, పొట్లకాయల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ లో వారు మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రెండో పదవీకాలంలోని చివరి అసెంబ్లీ సమావేశాల్లోనైన ముదిరాజ్ ల బీసీఏ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టకపోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ కమ్యూనిటీని నిర్లక్ష్యం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ నాయకులు బాలుగారి నర్సింహులు, సినేటి శ్రీనివాస్, తోట సంజయ్, మురళీ మోహన్, మధుసూదన్ లు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సీట్లు పెంచేదెప్పుడు..!

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చింది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగుతున్నాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మణిపూర్‌పై ఈ సమావేశాల్లో పెద్దగా చర్చ జరగలేదు. అయితే ఇంకా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్ర మాలు సాగాలి. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. దేశహితం కోసం కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంది. అనేక కీలక బిల్లులకు ఆమోదం లభించింది. ఇకపోతే ప్రపంచమే ఆశ్చర్యపోయేలా..భారత ప్రజలు ఔరా అనిపించు కునేలా ట్రిపుల్ తలాక్ బిల్లుతో పాటు ఆర్టికల్ 370కి మంగళం పాడించింది. నిజంగా భారతదేశ చరిత్రలో ఇదో కీలక మలుపు. ఇంతకాలం మూసపద్ధతుల్లో సాగుతున్న పాలనను భిన్నంగా ముందుకు తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మరిన్ని నిర్ణయాల కోసం ఇప్పుడు ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఒకటి పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం...రెండోది మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును ఆమోదించడం. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యవశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్నే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచు కోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 130కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్ల జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించాలి. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడమే మంచిది. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి అసమానతలను చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటు లో చర్చించాలి.వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రబావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. దేశంలో స్వాతంత్ర్యోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఇవన్నీ చర్చిస్తే మంచింది. అలాగే మహిళల ప్రాతనిధ్యం పెంచే మహిళా బిల్లును కూడా ఆమోదింప చేయడం ద్వారా వారికి స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఇవ్వాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. ఇంతకాలం పార్లమెంటులో సంపూర్ణ మెజార్టీ ఉన్నా ఇలాంటి నిర్ణయాలపై చర్చ చేయడం లేదు. మహిళా బిల్లును గట్టెక్కించడంలో కనీసం ప్రస్తావన కూడా జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే మహిళాబిల్లు గట్టెక్కుతుందని అంతా ఆశించారు. ఈ దశలో బిజెపి మాత్రమే మహిళా బిల్లును తీసుకుని వస్తుందన్న భరోసా ఇప్పుడు మహిళ్లో వ్యక్తం అవుతోంది. మహిళా బిల్లును ఆమోదించక పోవడం,దాని గురించి ప్రస్తావించకపోవడం ఓ రకంగా రాజకీయ పార్టీల వైఫల్యంగానే చూడాలి. ఎన్నో ఆదర్శాలు వల్లించిన పార్టీలు, వాటి నేతలు ఈ విషయంలో ఘోర వైపల్యాన్ని ప్రదర్శించాయి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా గత రెండు దశాబ్దాలుగా మహిళా బిల్లు మాత్రం గట్టెక్కలేకపోతోంది. లోక్‌సభలో సంపూర్ణ మెజార్టీ ఉన్నందున మోడీప్రభుత్వం దీనిని ముందుకు తీసుకునివచ్చే ప్రయత్నం చేయాల్సి ఉంది. మహిళాబిల్లుతో పాటు గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదరశ్ రాజకీయాలకు శ్రీకారం చుట్టాలి. మహిళా సమానత్వమే సమాజానికి హితం అని చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్ళాలి. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. చట్టసభల్లో మూడోవంతు రిజర్వేషన్లు ఎవరి దయాధర్మంగానో కాకుండా హుక్కుగా, సగౌరవంగా లభించాల్సి ఉంది. మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించినప్పుడే సామాజిక ప్రగతి సాధ్య పడుతుంది. ఏకాభిప్రాయ సాధన,ఉపకోటా పేరిట ఇంతకాలం రాజకీయం చేస్తూ వచ్చారు. మహిళా బిల్లుకు లోక్‌సభలో మద్దతు పలికే పార్టీల్ని కూడగట్టే యత్నాలను చేయాలి. ఇలా అనేకానేక నిర్ణయాలు ముందుకు రావడం లేదు. మరో పది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగబోతున్న వేళ కీలక నిర్ణయాలపై చర్చకు పూనుకోవాల్సి ఉంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

# వానా వానా రావాలి



సృజననీటికోసం బిందె ఎత్తుకొని వెళుతూ "కృతిన్ రెండు వీధుల కవతల మంచి నీళ్ల ట్యాంకర్ వచ్చిందట. అందరూ వెళ్తున్నారు. తిరిగి రావడానికి ఎంత సేపు అవుతుందో, నీవు బడికెళ్లేటప్పుడు తాళం వేసి, తాళం చెవి ప్రక్కింటిలో ఇచ్చి వెళ్ళు " అంటూ కొడుకు వైపు చూస్తూ చెప్పింది .

" అలాగే అమ్మా"అన్నాడు కృతిన్

నాలుగవ తరగతి చదువుచున్న కృతిన్ గత రెండు నెలలుగా గమనిస్తున్నాడు. ఈ పట్టణంలో నీటి ఎద్దడి చాలాఉంది. కార్పొరేషన్ వారి కొళాయి కనెక్షన్ ఇంటికి ఉన్నానీటి కరువు వల్ల వారం లేక పది రోజులకొకసారి కాస్సేపు నీరు వస్తుంది .తండ్రి ఆఫీస్ నుండి ఇంటికి రాగానే వీధి చివర ఉన్న బోర్ పంప్ దగ్గరకెళ్ళి ప్రతిరోజూ ఐదు, ఆరు బిందెలు అయినా తేవడం చూస్తూనే వున్నాడు.

ఆ రోజు బడినుండి రాగానే ఉతకడానికి తన బడి దుస్తులు తీసి వేరే మార్చుకున్నాడు.

బయట వాతావరణంలో మార్పు వచ్చింది .మబ్బులు దట్టంగా కమ్మసాగాయి .మరి కొంత సేపట్లో వర్షం ఒక్కసారిగా కురవసాగింది.

ఉతకడానికి వేసిన బడిదుస్తులు తీసుకొనబోతుంటే " కృతిన్ ఏమైంది "అడిగింది తల్లి

"అమ్మా వర్షం వస్తోంది .వర్షంలో కాస్సేపు ఆడుకొంటాను.బడి దుస్తులు ఎలాగూ ఉతకాలిగా. ఇవి వేసుకొని వెళ్లి ఆడుకొంటాను." అన్నాడు కృతిన్

"కృతిన్ వర్షంలో తడిస్తే జాలుపు జ్వరం ...." అన్నాడు కృతిన్ తండ్రి ప్రశాంత్.

" ఐస్ క్రీం తింటే జాలుపు చేస్తుందని చెబుతూ తీసిస్తున్నారుగా...ఒక్కరోజు తడిస్తే ఏం కాదు నాన్నా, జలుపు వచ్చినా పరవాలేదు. నేను ఈ రోజూ వర్షంలో తప్పకుండా వెళ్ళాలి . " అన్నాడు కృతిన్.

" ఏంట్రా నీవు చెప్పేది "

" చెట్లు నాటితే వర్షం వస్తుందని మా మాష్టారు చెప్పారు .మా తరగతిలో రామ్మూర్తి వాళ్ళనాన్నగ్రామంలో రైతు .వర్షంలేక చాలా బాధపడుతున్నాడంట. చెరువు ఎండిపోయిందట. చెట్లు నాటితే వర్షం వస్తుందని రాంమూర్తి కూడా చెప్పాడు. వర్షం రాక పోవడం వలన మీరు నీటి కోసం ఎంత కష్టపడుతున్నారో నేను రొజూ చూస్తున్నాను . వర్షం రావాలని నేను ఇంటుముందు రోడ్డు ప్రక్కన రెండు చెట్లు నాటాను. వర్షం వస్తే చెట్లు నాటిన విషయం మీతో చెప్పాలనుకున్నాను . ఇప్పుడు వర్షం వచ్చింది. ఆ వర్షంలో ఆడుకొంటూ వర్షానికి థాంక్స్ చెబుతాను." అన్నాడు కృతిన్.

" ఒక్క వ్యవసాయం చేసే రైతులు మాత్రం వర్షం కావాలని కోరుకొంటారు .పట్టణంలోని వారు చాలా మంది ప్రభుత్వం చూసుకొంటుంది అనుకొంటారుతప్ప చెట్లు కూడా నాటడం లేదు .కృతిన్ నువ్వు మంచి పని చేసావు .నేనూ నీతో పాటు వచ్చి వర్షంలో ఆడుకొంటాను.దుస్తులు మార్చనక్కరలేదులే " అంటూ కృతిన్ చేయి పట్టుకొంది తల్లి .

" పద నేనూ మీతో వస్తాను అన్నాడు తండ్రి

జోరుగా వర్షం కురుస్తున్న రోడ్డు మీదకు వెళ్లారు .

ఉత్సాహంతో మరింత సంతోషంతో "వానా వానా రావాలి%ౌ% చెరువులు బావులు నిండాలి ఎప్పుడు ఇలాగే రావాలి "బిగ్గరగా అంటూ ఎగరసాగాడు కృతిన్ .వారిని చూసి ఇరుగు పొరుగు పిల్లలు రోడ్డుమీదకు వచ్చి " వానా వానా రావాలి "అని అరుస్తూ గెంతులేయసాగారు

ఓట్ర ప్రకాష్ రావు - తిరుత్తణి, 09787446026

# వచ్చే ఏడాది భారత్ మార్కెట్‌లోకి ఫోక్స్‌వ్యాగన్ ఐడీ..!

ప్రముఖ జర్మనీ కార్ల తయారీ సంస్థ ఫోక్స్ వ్యాగన్ ఏజీ భారత్ మార్కెట్‌లో వచ్చే ఏడాది తొలి విద్యుత్ కారు విక్రయానికి ప్రణాళి రూపొందిస్తున్నది. ఐడీ.4 అనే పేరుతో వచ్చే స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యూవీ) కారును వచ్చే ఏడాది పరిమితంగా భారత్‌లో విక్రయించనున్నది. వచ్చే సెప్టెంబర్‌లో ఐడీ.4ఎలక్ట్రిక్ కారును ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నది. భారత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులు తేనున్నట్లు ఫోక్స్ వ్యాగన్ ప్యాసింజర్ కార్స్ డివిజన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ అశీష్ గుప్తా తెలిపారు. పరీక్షలు పూర్తయిన తర్వాత వచ్చే ఏడాది పరిమిత సంఖ్యలో కార్లు దిగుమతి చేసుకుంటామని గురువారం ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.ఎటువంటి అధికారిక అనుమతులు అవసరం లేకుండా కేవలం 2500 కార్లను దిగుమతి చేసుకునేందుకు కార్ల తయారీ సంస్థలకు అనుమతి ఇచ్చింది. ఈ పరిమితికి అనుగుణంగానే ఎలక్ట్రిక్ కార్లను భారత్ మార్కెట్‌లోకి తీసుకొస్తామన్నారు అశీష్ గుప్తా. అయితే, ప్రపంచ వ్యాప్తంగా సప్లయ్ చైన్‌లో ఇబ్బందుల వల్ల 2500 కార్లను దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నిస్తామని తెలిపారు.

# త్యాగానికి ప్రతిరూపం బత్తిని మొగిలయ్య

## ఆగస్టు 11...బత్తిని మొగిలయ్య గౌడ్ అమరుడైన దినం

బత్తిని మొగిలయ్య గౌడ్ ఓరుగల్లుకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు. రజాకార్లను ఎదిరించి పోరాడి అమరుడైన వీరుడు. బత్తిని మొగిలయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోట నివాసి.



తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్యలు, అన్న బత్తిని రామస్వామి గౌడ్... చెన్నమ్మ, మల్లయ్య దంపతుల ఐదవ సంతానంగా ఆ కాలపు దీరుడిగా ఖిల్లా ఓరుగల్లులో పాఠాలు నేర్చుకున్నాడు. మొగిలయ్య కోట బడిలో 4వ తరగతి వరకు చదివాడు. బత్తిని మొగిలయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ లిద్దరు ఆర్యసమాజ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు.

అన్న రామస్వామి, భూపతి కృష్ణమూర్తి, ఇతర కాంగ్రెస్ వాదుల తో కలిసి కాంగ్రెస్, ఆర్యసమాజ్ సమావేశాలకు వెళ్లేవాడు, అన్నదమ్ములు అన్ని విషయాలలో తోడుగా ఉంటూ, గౌడ కుల వృత్తి అయిన తాళ్లు ఎక్కతూ వ్యవసాయం చేసేవారు.

గౌడ్ ల పరిస్థితి చాల దుర్భరంగా ఉండే నాటి పరిస్థితులలో, నిజాం ప్రభువు కల్లు మీద, తాడిచెట్ల మీద పన్నులు వసూలు చేయడాన్ని, పన్నులు కట్టని గౌడులకు విధించే శిక్షలను ఆయన జీర్ణించుకునే వాడు కాదు. నిజాం పోలీసులన్నా, రజాకార్లన్నా ఆయనకు తీవ్ర వ్యతిరేకత ఉండేది.

స్వతంత్ర అభిలాషను విస్తృత పరిచే దిశగా పన్నెండవ జాతీయాంధ్ర మహాసభలు 1946లో వరంగల్ లోని మడికొండలో జరిగాయి. రహస్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండా ఎగుర వేయాలనేది సభల ఉద్దేశం. నిజాం రాష్ట్రంలో త్రివర్ణ పతాకావిష్కరణ అధికారికంగా నిషేధించ బడింది. జెండా ఎత్తడం అంటే దెబ్బలకు, జైలుశిక్షకు, మరణానికి వెరవకుండా చేసే సాహసోపేత కార్యక్రమమే. వరంగల్ కోటలో దేశభక్తి ప్రేరితులు అయిన యువకులు బత్తిని రామస్వామి గౌడ్, బత్తిని మొగిలయ్య గౌడ్, సంగరబోయిన కనకయ్య, సంగరబోయిన మల్లయ్య, నరిమెట్ల రామస్వామి,


వడ్లకొండ ముత్తయ్య, పోశాల కనుకయ్య, ఆరెల్లి బుచ్చయ్య తదితరులు జెండా వందన కార్యక్రమాలను కోట ప్రజల సమక్షంలో నిర్వహించే వారు. స్టేట్ కాంగ్రెస్, కార్యకర్తలందరికి రహస్యంగా నైనా జెండా ఎగుర వేయాలనే ఆదేశాలిచ్చింది. స్టేట్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం వరంగల్ లోని చైతన్యం కలిగిన యువకులు, కాంగ్రెస్ నాయకులు, ఆర్యసమాజ్ కార్యకర్తలు వరంగల్ కోటలో జెండా ఎగుర వేసే వారు.

11 ఆగస్టు 1946 ఆదివారం రోజు ఉదయం7.30 గంటలకు వరంగల్ తూర్పు కోటలో జెండా ఎగుర వేయడానికి వరంగల్, హన్మకొండ నుండి వచ్చి, కాంగ్రెస్ నాయకులు యం.యస్. రాజలింగం, టి.హయగ్రీవాచారి,

భూపతి కృష్ణమూర్తి, మదూరి రాజలింగం, బత్తిని సోదరులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హయగ్రీవాచారి జెండాను ఎగురవేయగా, త్రివర్ణ పతాకం వందనం చేసి పిల్లలు పెద్దలంతా జై కొట్టారు.

అప్పుడే సుమారు రెండు వందల మంది రజాకార్లు, వారి అనుయాయులు మారణా యుధాలతో ఖాసీం షరీఫ్ అనే రజాకార్ నాయకుని అధ్వర్యంలో, జెండా ఎత్తిన నాయకులను చంపడానికి నిజాం అనుకూల నినాదాలను చేస్తూ జెండా ఎత్తిన ప్రాంతానికి చేరుకున్నారు. ఎగిరిన జెండాను చూసి, కోపం కట్టలు తెంచుకున్న రజాకార్లు, జెండాను దించి తొక్కి, తగలబెట్టి, అంతా కలిసి బత్తిని రామస్వామి గౌడ్ ఇంటి వైపు అరుస్తూ, తిడుతూ వెళ్ళారు. జెండా ఎత్తిన ప్రధాన నాయకులైన హయగ్రీవ చారి, భూపతి కృష్ణమూర్తి, పంచాయతి హవల్దారు కె.సమ్మయ్య, వెంకట్రాం నర్సయ్య, యం.యస్.రాజలింగం వీరందరూ బత్తిని రామస్వామి ఇంట్లో కూడి, భవిష్యత్తు జెండా వందన కాంగ్రెస్ కార్యక్రమాల గురించి చర్చించు కుంటున్నారు. ఆ ఇంటి చుట్టూ మోహరించిన రజాకార్లు ఇంట్లోకి వెళ్ళి వాళ్లను చంపే ప్రయత్నం చేసారు. లోపల ఉన్న భూపతి కృష్ణమూర్తి కాంపౌండ్ కు గొళ్లెం పెట్టగా, రజాకార్లు రాళ్ళతో ఇంట్లోని వాళ్ళ మీద దాడి చేశారు. తలుపులు బద్దలు కొట్టి, జెండా ఎత్తిన నాయకులందరిని చంపాలని చూసారు. జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న మొగిలయ్య, అనంతరం తాళ్లెక్కడానికి తాటి వనానికి వెళ్లాడు. మొగిలయ్య భార్య లచ్చువ్వ 15 రోజుల బాలింత, పురిటి బిడ్డతో మంచంపై ఉంది. మొగిలయ్య భార్య లచ్చువ్వ, తల్లి చెన్నమ్మ ఈ దాడితో భీతిల్లి పోయారు. శనిగారం పుల్లయ్య అనే ఆర్యసమాజ్ కార్యకర్త తాటి వనంలో ఉన్న మొగిలయ్యను కలిసి రజాకార్ల దాడి గురించి చెప్పాడు. దాడి గురించి విన్న మొగిలయ్య ఒక్క క్షణం నిశ్చేష్టుడై, మరుక్షణం తన ఇంటివైపు పరుగు తీసాడు. ఆ ఇంట్లో ఉన్న వాళ్లంతా వందల మంది రజాకార్ల చేతుల్లో చనిపోయేట్టుగా ఉందని భావించి, తన ఇంటి వెనుక దర్వాజా నుండి రజాకార్ల కంటబడకుండ ఇంట్లోకి వెళ్ళి, మెరుపు వేగంతో ఇంటి సూరు లోని పదునైన కత్తిని తీసి, మెరుపులా రజాకార్ల మూకపై పడి యుద్ధం మొదలు పెట్టాడు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో సహా, రజాకార్లంతా చీమల పుట్ట చెదిరి నట్లుగా చెదిరిపోయారు. రజాకార్లు తిరిగి మొగిలయ్య పై మూకుమ్మడిగా రెండవ మారు దాడికి పాల్పడ్డారు. రెండవసారీ మొగిలయ్య వారిని తరిమివేశాడు, కానీ మూడవసారి దాడిలో ఖాసీం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య వైపు వస్తున్నప్పుడు, మొగిలయ్య తన శత్రువును నరకడానికి తన ఎత్తిన కత్తిని తన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. ఇదే అదనుగా భావించిన షరీఫ్ తన బల్లెంతో మొగిలయ్య గుండెల మీద పొడిచాడు. అలా రజాకార్ల మూకుమ్మడి దాడిలో మొగిలయ్య అమరుడైనాడు.

మొగిలయ్యను చంపిన ఖాసీం షరీఫ్ ని అతని అనుయాయులు, తమ భుజాలపై మోస్తూ ఇప్పటి వరంగల్ చౌరస్తాకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అప్పటి వరంగల్ తాలుకా దార్ (కలెక్టర్) అబ్దుల్ మొహిత్ మిల్ ఎదురేగి, హంతకుడైన ఖాసీం షరీఫ్ కు పూలమాల వేసి ఆలింగనం చేసుకున్నాడు.జెండా ఎత్తిన నాయకులకు ప్రాణభిక్ష పెట్టి, త్యాగనిరతి కి ప్రతిరూపంగా నిలిచి, 25 సంవత్సరాల వయస్సులోనే అమరుడైన నిష్కళంక దేశభక్తుడు బత్తిని మొగిలయ్య స్మృతి చిరస్మరణీయంగా మిగిలి పోవాలని వరంగల్ నడిబొడ్డున గల జె.పి.ఎన్ రోడ్ లో 1954 లో మొగిలయ్య స్మారక భవనాన్ని ప్రజలు ఏర్పాటు చేసారు.



రాము కిష్టయ్య సంగన భట్ల..
9440595494

# విస్తృతంగా వాహనాల తనిఖీలు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు





భీమదేవరపల్లి ఆగస్టు 10 (ప్రజామంటలు)

మండల కేంద్రంలో హనుమకొండ – సిద్దిపేట హైవేపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బుధవారం రాత్రి 32 బైకులు, 15 కార్లు, 15 ఆటోలు తనిఖీ చేసి 10 వాహనాలపై కేసులు నమోదు చేశారు. 13 వాహనాలు సీజ్ చేసి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఏసీపీ పి. డేవిడ్ రాజ్ మాట్లాడుతూ%ౌ%. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, జరిమానాలను విధిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురు పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎలుకతుర్తి సీఐ ఏ ప్రవీణ్ కుమార్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల వేదిక ఏర్పాటు



గొల్లపల్లి ఆగస్టు 10 (ప్రజామంటలు)

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఫోరం కృషి చేస్తుందని సిజిఆర్ఎఫ్ –2 చైర్మన్ కె. ఈశ్వరయ్య తెలిపారు. గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి, చిల్వకోడూర్, పెగడపల్లి, బతుకెపెల్లి సెక్షన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ఫోరం దృష్టికి తీసుకువచ్చారు .అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నివేదిక ఎంతో దోహదపడుతుందని తెలిపారు వెంటనే సమస్యలను పరిష్కరించి డిపార్ట్మెంట్ నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు ఈ వేదిక ద్వారా వివిధ రకాల విద్యుత్ సమస్యలకు పరిష్కారం అందినట్లు ఉందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సిజిఆర్ఎఫ్ టెక్నికల్ మెంబర్ అశోక్, ఫైనాన్స్ మెంబర్ ఎల్ కిషన్, ఆపరేషన్ ఎస్ఈజి సత్యనారాయణ, డిఈఈ ఏ. రాజిరెడ్డి, ఎస్ఏఓ తిరుపతయ్య, వి. రమేష్, ఏఏఓ ఈఆర్ఓ మల్యాల, పి. వరుణ్ కుమార్ ఏడిఈ, గొల్లపల్లి, చిల్వకోడూరు పెగడపల్లి, బతుకెపెల్లి, ఏఈఈ లు దివాకర్, మునిందర్, శ్రీనివాస్, మధు సబ్ డివిజన్ లోని సబ్ ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో మద్యం తాగుతున్న ఆకతాయిలు



తరిగొప్పుల ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

మండలంలోని సోలిపురం పాఠశాలలో ఎంతోమంది చదువుకొని జ్ఞానులైన వారు చాలామంది ఉన్నారు. బడిని ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదు.! ఇది ఆసరాగా తీసుకొని కొందరు ఆకతాయిలు మద్యం లాంటి దురలవాట్లకు పాఠశాలను వినియోగించుకుంటున్నారు. ఇంతటితో ఆగకుండా సీసాలను పగలగొట్టడంతో అవి గ్రుచ్చుకొని ఇటీవల విద్యార్థి గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# పట్టుదలతో మూడు ప్రభుత్వం ఉద్యోగాలు పట్టుకుంది : మామిడిపెల్లి ఇంద్రాణి



గొల్లపల్లి ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

మండలం లోని ఇబ్రహింనగర్ గ్రామానికి చెందిన రాజేశ్వరి లచ్చన్నల కూతురు కళ్యాణి. తన ప్రాథమిక విద్య గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసింది. చదువులో మేటి. అన్నికళల్లో అందెవేసిన చెయ్యి. అనుకున్నది సాధించి తనను,తన కుటుంబాన్ని ఉన్నత స్థానంలో ఉంచాలన్నది ఆమె కళ. తనకి ఒక అన్నయ్య, ఒక చెల్లి. ఇంట్లో పెద్ద కూతురు అవడంతో తనకంటూ కొన్ని బాధ్యతలు. మధ్యతరగతి కుటుంబం కావడంతో ఆ బాధ్యతలకు ఎన్నో బరువులు. ఈ కాలంలో ఒక ఉద్యోగం సాధించడం ఎంతో కష్టంతో మరియూ ఎన్నో ఖర్చులతో కూడుకున్నది. ఆ పైన ఇంట్లో పెద్ద కూతురు కావడంతో పెళ్లి ప్రస్తావనలు ఎన్నో సార్లు వచ్చాయి.వాటన్నిటినీ అధిగమించి మనసును లగ్నం చేసి చదువు మీద ధ్యాస పెట్టడం చాలా కష్టం. కానీ తన కళకి తన కష్టం అడ్డం కాలేదు. తల్లి దండ్రులు కూతురు చదువుకి ఎప్పుడూ అడ్డు చెప్పలేదు. డిగ్రీ జగిత్యాలలోని ఎన్.ఎస్.వి. కాలేజీలో పూర్తి చేసి, పీజీనీ హైదరాబాద్ లోని కోటి విమెన్స్ కాలేజీ లో పూర్తి చేసింది. అప్పడి నుండే పోటీ పరీక్షలను అర్థం చేసుకోవడం మొదలు పెట్టింది. 2018 లో పోలీస్ ఉద్యోగం కోసం ప్రయత్నించింది. కానీ సఫలం అవ్వలేక పోయింది. కోచింగ్ కోసం వెచ్చించే ఆర్థిక స్థోమత తనకి లేదు. తన సొంతంగానే చాలా కష్టపడింది. చాలా పరీక్షలకి హాజరయింది. కానీ ప్రతీ పరీక్షలో ఒకటి రెండు మార్కులతో ఉద్యోగం చేజారిపోయింది. పీజీ తర్వాత బీఇడి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పూర్తి చేసి సి– టెట్ లో ఉత్తీర్ణురాలైంది. కొన్ని రోజులు కాంట్రాక్ట్ లెక్చరర్ పని చేసి ఇంట్లోకి డబ్బులు సమకూర్చింది.కొన్ని రోజులకు ఆ ఉద్యోగం మానేసి బ్యాంకింగ్ మరియూ ఎస్ఐ పరీక్షకి సాధన మొదలు పెటింది. అలా తన మొదటి ప్రయత్నంలోనే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఉద్యోగం సాధించింది . ఒక వైపు ఆ ఉద్యోగాన్ని చేస్తూనే ఎస్ఐ మెయిన్స్ కి కూడా ప్రిపేర్ అయింది. మొన్న విడుదల చేసిన ఎస్ఐ ఫలితాల్లో సివిల్ ఎస్ఐ గా ఎంపికైంది. అలా గ్రామంలోనే మొదటి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టబోతుంది, మరియు మొదటి మహిళా ప్రభుత్వ ఉద్యోగి. గ్రామస్థులంతా ఎంతో ఆనందంతో అభినందించారు. కుటుంబంలో వెలుగు ఛాయలు తొంగి చూసాయి. మరియు ఈ మధ్యే విడుదల చేసిన ఎస్ బిఐ బ్యాంకింగ్ పరీక్ష ఫలితాల్లో క్లర్క్ గా మరో ఉద్యోగం తన చేతిలో పడింది. ఇలా మొత్తం మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో గ్రామంలో చదివే ఆడపిల్లలందరికీ అమే ఆదర్శంగా నిలబడింది. ఉద్యోగం ఏదైనా అందులో సంతృప్తి దొరకడం ముఖ్యం. అది సాధించేంత వరకూ కళ్యాణి తన పట్టు వదల్లేదు. ఎన్నో సంవత్సరాల నిరంతర సాధనే ఆమె సంతృప్తికి, విజయానికి కారణం. విజయం సాధించినందుకు కాదు తను ఆదర్శం, ఆ విజయానికి ముందు ఎన్నో పరాజయాలను ఎదుర్కొని కూడా నిలబడి మళ్లీ ప్రయత్నించింది. మానసిక ధైర్యం ఇవ్వడంలో తన కుటుంబ సభ్యులు మరియూ స్నేహితులు ఎపుడూ వెనకడుగు వేయలేదు. తాను కూడా దేనికీ వెనుకడుగు వేయలేదు. అదే తనను ముందుకు నడిపింది. ముందుకు నడుపుతూనే ఉంటుంది.


# ల్యాబ్ టెక్నిషియన్లకు చుక్కలు చూపెడుతున్న టీఎస్పీఎస్సీ

## - పోస్టుల భర్తీ ప్రక్రియలో గందరగోళంగా కొత్త రూల్స్

## - ఆన్లైన్ అప్లైడ్ చివరి తేదిని పరిగణలోనికి తీసుకోవాలని అభ్యర్థుల మొర

సికింద్రాబాద్ ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

కొత్త నిబంధనలను తెరపైకి తెస్తూ, ల్యాబ్ టెక్నిషీయన్ల పోస్టుల భర్తీ ప్రక్రియలో క్వాలిఫైడ్ అభ్యర్థులకు టీఎస్పీఎస్సీ పరేషాన్ చేస్తోంది. దాదాపు 6 ఏండ్ల క్రితం అప్లై చేసి, అనేక పరీక్షలు రాసిన తమకు న్యాయం చేయాలని పలువురు క్వాలిఫైడ్ అభ్యర్థులు ఈమేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, టీఎస్పీఎస్ సెక్రటరీ లకు లేఖలు రాశారు. వివరాలు ఇవి..లాబ్ టెక్నిషయన్ గ్రేడ్%--%2 పోస్టుల భర్తీకి టీఎస్పీఎస్సీ 18 డిసెంబర్ 2017 న నోటీఫికెషన్ జారీ చేసింది. నోటిషికేషన్ ప్రకారం 23 డిసెంబర్ 2017 నుంచి వెబ్ఆప్షన్ ఆన్లైన్ లో దరఖాస్తులను స్వీకరించారు. 10 మార్చి 2018 వరకు అర్హత కలిగిన అభ్యర్థులందరూ సర్టిఫికెట్లతో దరఖాస్తు అప్ లోడ్ చేసుకొనుటకు అవకాశం ఇచ్చారు. మే 11న అభ్యర్థులు పోటీ పరీక్షలు రాశారు. మొత్తం 200 పోస్టులకు 8వేల మంది అభ్యర్థులు పోటీ పడగా, ఫలితాల తర్వాత ఇందులో 800 మందితో మెరిట్ క్యాండెట్స్ తో ఫైనల్ లిస్ట్ తయారు చేశారు. రాతపరీక్షల నిర్వహించిన 5 ఏండ్ల తర్వాత ఇప్పుడు టీఎస్పీఎస్సీ అధికారులు లాబ్టెక్నిషీయన్ల పోస్టుల భర్తీ కి కసరత్తు ప్రారంభించారు. ఈ ఐదేండ్ల కాలంలో రిటైర్మెంట్ అయిన వారి సంఖ్యను పరిగణలోనికి తీసుకొని మొత్తం 325 లాబ్ టెక్నిషీయన్ల పోస్టుల భర్తీకి ఇప్పుడు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తున్నారు. అయితే డీఎంఎల్టీ (డిప్లోమా ఇన్ మెడికల్ లాబ్ టెక్నిషీయన్) సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ గడువును నోటిఫికేషన్ జారీ చేసిన తేది 18 డిసెంబర్ 2017 కి లోపు తేదీని మాత్రమే పరిగణలోనికి తీసుకుంటున్నారని క్వాలిఫైడ్ అభ్యర్థులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం వాస్తవానికి అప్లికేషన్ల స్వీకరణ గడువు చివరి తేది అయినటువంటి 10 మార్చి 2018 వరకు పారామెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ కాబడిన వారిని అర్హులుగా పరిగణలోనికి తీసుకోవాల్సి ఉంటుందని అభ్యర్థులు చెబుతున్నారు. లేనిపక్షంలో మెరిట్ సాధించిన



TSPSC Lab Technician Grade 2 Recruitment 2017-18

There are 200 vacancies in TSPSC Lab Technician Grade 2 Recruitment 2017-18. The Commission reserves the right to conduct the Examination either Computer Based Recruitment Test or Offline OMR based Examination of objective type Important dates for TSPSC Lab Technician Grade 2 Recruitment 2017-18 is given below.

| Events | Dates |
|---|---|
| Submission of online applications | 23 Dec 2017 |
| Last date for submission of ONLINE applications | 10 Mar 2018 |
| Hall Tickets available | 04 May 2018 |
| Examination | 11 May 2018 |
| Result | To be |

అభ్యర్థులు నష్టపోతారని అంటూ నిరుద్యోగుల ప్యారెంట్స్ ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు. ఈ విషయమై క్వాలిఫైడ్ లాబ్ టెక్నిషీయన్లు, వారి ప్యారెంట్స్ సీఎం కేసీఆర్, టీఎస్పీఎస్సీ సెక్రటరీ, హెల్త్ మినిస్టర్ హరీష్రావు లతో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు మందకృష్ణమాదిగ, బీఎస్పీ అద్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లకు న్యాయం చేయాలని వినతిపత్రాలను అందచేశారు.

# సెప్టెంబర్ 6న బుగ్గారం జిపి పై లోకాయుక్తలో విచారణ



బుగ్గారం ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై లోకాయుక్త (కోర్టు) లో సెప్టెంబర్ 6న విచారణ జరుగనుంది. జిల్లా ఉన్నతాధికారులు 32 పేజీలతో కూడిన 18 షీట్ల నివేదికను లోకాయుక్త రిజిస్ట్రార్ కు అందజేశారు. అట్టి నివేదికను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలుపాలని పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి కి లోకాయుక్త రిజిస్ట్రార్ సూచించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ లో నిధుల దుర్వినియోగం జరిగిందని అదే గ్రామస్థుడు చుక్క గంగారెడ్డి గత మూడు సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. స్థానిక, జిల్లా ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కు కూడా గతంలో ఆయన పిర్యాదులు చేశారు. కానీ సరైన పద్ధతిలో చట్టబద్దంగా విచారణ జరుగకపోవడం, నిధుల దుర్వినియోగాన్ని కూడా అధికారులు కప్పి పుచ్చడం జరిగిందని చుక్క గంగారెడ్డి అనేక సార్లు ఆరోపించారు. ఆయా అధికారులపై కూడా జిల్లా కలెక్టర్ కు ఆయన పిర్యాదులు చేశారు. జిల్లా కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారులు కూడా సమగ్ర విచారణ చేపట్టక పోవడం, నిధుల దుర్వినియోగం ఋజువు అయినప్పటికీ చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వలన బుగ్గారం గ్రామస్థులు, కుల సంఘాల వారు అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజా ఉద్యమకారుడు, ఆర్టీఐ కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ అయిన చుక్క గంగారెడ్డి 2022 సెప్టెంబర్ 21న లోకాయుక్త ను ఆశ్రయించాడు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులపై ఆయన లోకాయుక్త రిజిస్ట్రార్ కు పిర్యాదు చేయడం జరిగింది. చుక్క గంగారెడ్డి పిర్యాదు ను స్వీకరించిన లోకాయుక్త రిజిస్ట్రార్ జగిత్యాల జిల్లా ఉన్నతాధికారులకు నోటీసులు జారీచేసి సరైన నివేదిక అందజేయాలని ఆదేశించారు. లోకాయుక్త ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు గత జూన్ 21న 18 షీట్ల తో కూడిన 32 పేజీల నివేదికను లోకాయుక్త కు అందజేశారు.

అందులో కూడా అనేక దాపరింపులు, అక్రమాలు, న్యాయస్థానాలను కూడా తప్పుద్రోవ పట్టించే చేష్టలు జరిగినట్లు తెలుస్తోంది. దుర్వినియోగం అయిన నిధుల సొమ్ము లక్షల్లో రికవరీ చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు అట్టి నివేదికలో పేర్కొన్నారు. కానీ లక్షలాది రూపాయలు రికవరీ చేసి కూడా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, అవకతవకలు, అధికారుల పనితీరుపై బుగ్గారం ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ సీ కౌశిక్ రెడ్డి



జమ్మికుంట ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం 15వ వార్డు కౌన్సిలర్ పాతకాల రమేష్ తండ్రి నర్సయ్య ఇటీవల మృతి చెందగా గురువారం వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ శాసన మండలి సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మరియు కౌన్సిలర్స్ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీబస్తీలో కొత్త ఓటర్ల నమోదు



సికింద్రాబాద్ ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావునగర్ హమాలీబస్తీ కమ్యూనిటీ హాల్ లో గురువారం కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా 18 ఏండ్లు నిండిన అర్హులైన యువతీ, యువకులు వచ్చి, తమ పేర్లను నమోదు చేసుకొనుటకు దరఖాస్తులను సమర్పించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు నరేంద్ర, వంశీ, అనిల్ కుమార్ , స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎం.కుశాల్, ఆర్ .దుర్గ, మల్లేశం, సాయిరామ్, వెంకటేశ్, నరేశ్ పాల్గొన్నారు.

# చిర్ర ఇంద్ర ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు, అన్నదానం



జనగామ ఆగస్ట్ 10 (ప్రజామంటలు)

ఆలేరు ఏకశిల స్కూల్ ప్రిన్సిపల్ చిర్ర ఇంద్ర ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా శామీర్పేట మాతాశిశు హాస్పిటల్ అన్నదానం చేశారు. అదేవిధంగా వర్ధన్ ఆశ్రమంలో చిన్నారుల మధ్య కేక్ కటింగ్ చేసి ఆశ్రమం నిర్వహితులు ఏకశిల స్కూల్ యాజమాన్యం సహాయంతో కత్తుల లక్ష్మి రవీందర్ కు స్వయంగా పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల స్కూల్ యాజమాన్యం వంశీ, పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షులు జోగు భాస్కర్, సంతోష్, జోగు ఉదయ్,రోహిత్,సాయి,రంజిత్, నరేంద్ర పవన్ పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులపై దాడి..

ఒంగోలు : వృద్ధ దంపతులపై కొందరు దాడి చేసి వారు ఉంటున్న ఇల్లును కూల్చారు. ఈ ఘటన కొత్తపట్నం రోడ్డులో నల్లూరి నర్సింగ్ హెూం ఎదురు తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే.. తమ వంశపారంపర్యంగా వచ్చిన పెంకుటింట్లో ఉమ్మడిశింగి లీలావతి, నాగార్జునరావు దంపతులు నివాసముంటున్నారు. ఈ ఇంటి విషయంలో గత కొన్నేళ్లుగా కోర్టు వివాదం నడుస్తోంది. అయితే దర్శికి చెందిన లక్ష్మయ్య అతని భార్య శైలజతోపాటు మరో ఇరువురు వ్యక్తులు ఎక్స్కవేటర్ను తీసుకొచ్చి ఇంట్లో వృద్ధులు నిద్రిస్తున్న సమయంలో ఇంటిని కూల్చేందుకు సిద్ధమయ్యారు. బయట పడుకున్న దంపతుల కుమారుడు హేమంత్ నిద్రలేచి గమనించి పరుగు తీసి డయల్ 100కు ఫోన్ చేశాడు. ఈ లోపే వృద్ధ దంపతులపై దాడి చేసి ఇంటిని కొంతభాగం కూల్చివేశారు. విషయం తెలిసి పోలీసులు అక్కడకు వచ్చే సరికి ఎక్స్కవేటర్ను వదిలివేసి వారంతా అక్కడ నుంచి పరారయ్యారు. ఈ మేరకు లీలావతి ఒంగోలు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు సీఐ జగదీష్ తెలిపారు.

# రైతులందరికీ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు

త్రిపురాంతకం, : విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కోసం దర ఖాస్తు చేసుకున్న రైతులందరికీ ట్రాన్స్ఫార్మర్లను ఉచితంగా ఏర్పా టు చేస్తున్నట్లు విద్యుత్శాఖ ఎస్ఈ కేజీవీ సత్యనారాయణ తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వి షయమై రైతులతో మాట్లాడేందుకు మండలంలోని మేడపి, అ న్నసముద్రం, గుట్లఉమ్మడివరం గ్రామాలలో సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పర్యటణ చేశారు. రైతుల నుంచి వివరాలను ఆయన సేకరించారు. అనంతరం త్రిపురాంతకం విద్యుత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా విలేకరులతో ఎస్ఈ మాట్లాడుతూ మండలంలో ఇంకా సుమారు 570 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాల్సిఉందన్నారు. వీటిలో ఈనెలాఖరులోపు 375 మంది రైతులకు ఏర్పాలు చేస్తామని తెలిపారు. మిగిలినవి మరో పది రోజులలోపు ఏర్పాటు చేసేందుకు రైతులకు చెప్పామన్నారు. లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే 16 ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు అనుమతిచ్చామని తెలిపారు.

# పశుగ్రాసం కొరత - విత్తనాల సబ్సిడీకి స్వస్తి



ఇచ్ఛాపురం:మూగజీవాలకు పశుగ్రాసం కొరత వెంటాడుతోంది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పశుగ్రాసం కొరత ఏర్పడుతుందన్న ముందుచూపుతో.. గత టీడీపీ ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాల పెంపకానికి చేయూతనిచ్చింది. వ్యవసాయ, పశుసంవర్ధకశాఖలు కలిసి మేలైన బహువార్షికం, ఏక వార్షికం గడ్డి విత్తనాలను సబ్సిడీపై అందించి క్షేత్రాల పెంపకానికి తోడ్పాటునిచ్చాయి. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం వాటికి స్వస్తి పలికింది. ఫలితంగా పాడి రైతులకు పశుపోషణ భారంగా మారింది. యాంత్రీకరణ అన్నదాతలకు లాభదాయకంగా ఉన్నా, పాడి పరిశ్రమపై ప్రభావం పడుతోంది. గతంలో వరి పంటను కూలీలు కోసేవారు. వరి గడ్డి లభించేది. ప్రస్తుతం అధిక శాతం యంత్రాలు వాడుతుండడంతో గడ్డి దొరకడం లేదు. వైసీపీ ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాల పెంపకానికి ప్రోత్సాహం ఇవ్వడం లేదు. దీంతో పశుగ్రాసం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డిమాండ్ పెరిగి అధిక ధరలకు సుదూర ప్రాంతాల నుంచి పశుగ్రాసాన్ని కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని పాడిరైతులు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో చాలా మండలాల్లో పాడిపశువులు పెంచుతూ.. అత్యధిక మంది జీవనం సాగిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ గణాంకాల ప్రకారం 2.20 లక్షల పాడి పశువులు, 25 వేల వరకు గేదెలు ఉన్నాయి. సుమారు 1.85 లక్షల హెక్టార్లలో వరి పంట సాగు చేస్తున్నారు. కూలీల కొరతతో అధిక శాతం రైతులు యంత్రాలతో వరి కోతలు పూర్తి చేశారు. కొంతమంది తమ పాడి పశువుల పోషణకు కూలీలతో కోతలు కోయించారు. యంత్రాల వినియోగంతో పశువుల సంఖ్యకు సరిపడా గడ్డి దొరకడం లేదు. ఒక్కో పశువుకు రోజుకు నాలుగు నుంచి ఆరు కిలోల గడ్డి అవసరమవుతుందని పోషకులు చెబుతున్నారు. ట్రాక్టరు లోడు వరి గడ్డి సుమారు రూ.10 వేలు పలుకుతోంది. ఫలితంగా పశుపోషణ పాడి రైతులకు భారంగా మారింది. ప్రభుత్వం స్పందించి పశుగ్రాస క్షేత్రాల పెంపకాలకు ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు. పశుగ్రాసం కొరతతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాం. దాణా ధరలు అధికమయ్యాయి. పాడి పశువుల పోషణి గిట్టుబాటు కావడం లేదు. ప్రభుత్వం గతంలో మాదిరి రాయితీపై విత్తనాలు అందించి క్షేత్రాల సాగుకు చేయూత ఇవ్వాలి. గతంలో పశుగ్రాస క్షేత్రాలు సాగును అమలు చేశాం. ప్రస్తుతం రైతుభరోసా కేంద్రాల ద్వారా పాడి రైతులకు రాయితీపై గడ్డి విత్తనాలు అందజేస్తున్నాం. వారి సొంత స్థలంలో విత్తనాలు వేసి పెంచుకోవచ్చు. రాయితీపై సమీకృత దాణా సరఫరా చేస్తున్నాం.

# మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్



మచిలీపట్నం: మహిళా సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోజూ అనీమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. జేసీ అపరాజితసింగ్, ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. చల్లపల్లి మండల పరిషత్‌కు చెందిన రాజీవ్‌గాంధీ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 18 దుకాణాలకు 2011 నుంచి వేలం నిర్వహించడం లేదని విచారించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. పోర్టుకు అనుసంధాన రహదారుల కోసం భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని మార్కెట్ విలువ ప్రకారం ఎకరాకు రూ.1.50 కోట్లు నష్టపరిహారం చెల్లిస్తే భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు పోతేపల్లికి చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. ఆధార్ కేంద్రం ప్రారంభం: ఆధార్ నవీకరణ సేవల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కేంద్రం ద్వారా అందించే సేవలపై సిబ్బందిని ఆరా తీశారు. జాతీయ రహదారి పనులు సమన్వయంతో చేపట్టాలి: జాతీయ రహదారులకు సంబంధించిన పనులను సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ రంజిత్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం విజయవాడ తూర్పు, పశ్చిమ బైపాస్ రహదారిపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. జాతీయ రహదారి -16కు సంబంధించి గన్నవరం నియోజకవర్గ పరిధిలోని పొట్టిపాడు నుంచి ఉయ్యూరు మీదగా గుంటూరు వైపు వెళ్లే పనులను ఆయా శాఖల అధికారులు చర్చించి చేపట్టాలన్నారు. జేసీ అపరాజితసింగ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. జగనన్న లేఔట్‌ల్లో గృహ నిర్మాణాల లక్ష్యం పూర్తి చేసే విషయంలో అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. జడ్పీ సమావేశ మందిరంలో జేసీ అపరాజితసింగ్‌తో కలిసి గృహనిర్మాణాల పురోగతి, ఇతర సమస్యలపై మండలాల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# మాదకద్రవ్యాల నివారణకు పటిష్ట ప్రణాళిక



శ్రీకాకుళం అర్బన్: మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల విక్రయాలపై నిఘా పెంచాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. జాతీయ బాలల హక్కుల కమిషన్, మాదకద్రవ్యాల నిరోధక శాఖలు సంయుక్తంగా రూపొందించిన జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు నెలవారీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించాలని, ఇందుకోసం పటిష్ట ప్రణాళికను రూపొందించాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. మత్తు కలిగించే పదార్థాలను విక్రయించే షాపులపై నిఘా పెట్టాలన్నారు. మద్యం షాపుల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మందుల షాపులు, ఇతర ట్రేడర్స్‌తో సమావేశాలు నిర్వహించి, చట్టంలోని అంశాలను వివరించాలని చెప్పారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం, పొగాకు, గంజాయి విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్పరిణామాలను వివరిస్తూ విద్యాసంస్థల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఐసిడిఎస్ పీడీ అనంతలక్ష్మి, ఎఎస్‌పి టి.పి విఠలేశ్వరరావు, జాయింట్ యాక్షన్ ప్లాన్ నోడల్ ఆఫీసర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.వి రమణమూర్తి, డిఎంహెచ్ఒ మీనాక్షి, ఔషధ నియంత్రణశాఖ, జిల్లా బాలల సంరక్షణాధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'యువగళం'తో వైసిపి నాయకుల్లో అలజడి



పలాస: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్రతో వైసిపి నాయకుల్లో అలజడి మొదలైందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో నారా లోకేష్ 100 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసిన సందర్భంగావిలేకరులతో ఆమె మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర వల్ల రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాధరణ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కి ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయన్నారు. ఆ భయంతోనే జగన్ కొందరు అధికారులు, పోలీసులతో పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తు న్నారని విమర్శించారు. పాదయాత్ర బంగారు పాళ్యం చేరుకోగానే విద్యుత్ నిలిపివేశారని, అన్ని అనుమతులు ఉన్నా మూడు వాహనాలను సీజ్ చేసి బహిరంగ సభ జరగకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. తిరిగి లోకేష్ సహా టిడిపి నాయకులపై కేసులు పెట్టడం దారుణమని అన్నారు. జగన్ పాదయాత్రను అధికారంలో ఉన్న టిడిపి అడ్డుకోలేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న జగన్ లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం ఇటువంటి నీచ రాజకీయాలు ఎక్కడా చూడలేదనిమండి పడ్డారు. జగన్ ఎన్ని అడ్డంకులు సష్టించినా సరే లోకేశ్ పాదయాత్రను విజయవం తం కావడం ఖాయమన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, నాగరాజు, ఎస్.నవీన్, కొవ్వూరు సురేష్, జోగమల్లి, శంకర్, ఆత్మారావు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు టెండర్లు వెంటనే ప్రారంభించాలి



ఎటపాక:రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు తునికాకు టెండర్లను వెంటనే ప్రారంభించాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కాక అర్జున్ దొర డిమాండ్ చేశారు. గిరిజన సంఘం కార్యాలయంలో బుద్దుల భద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ దొర మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగాక రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు బీడీ ఆకు సేకరణను పూర్తిగా మర్చిపోయారని, ఆదివాసీల ఉపాధిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఆదివాసీలకు తునికాకు సేకరణ ద్వారా రావాల్సిన ఆదాయం, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో దక్కకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2012 నుండి 2022 వరకు తునికాకు సేకరణ బోనస్ చెల్లించకుండా సేకరణదారుల శ్రమని ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. పెండింగ్లో ఉన్న బోనస్‌లను జాప్యం చేయకుండా వెంటనే సేకరణదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలైన ఒడిశా, చత్తీస్‌ఘడ్‌లో కట్టకు రూ.4 నుండి రూ.5 ఇస్తుంటే, ఎపి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 కూడా చెల్లించడం లేదని పేర్కొన్నారు. బోనస్ పేరుతో పచ్చికట్టకు సరైన ధర చెల్లించడం లేదని, బోనస్ కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చింతూరు డివిజన్లో నాణ్యమైన తునికాకు లభ్యమవుతుందని, కావున బోనస్ లేకుండా ఒకేసారి పచ్చి కట్టకు రూ.5 చొప్పున చెల్లించాలని, తక్షణమే టెండర్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు సవలం రాము, నక్కా సూరిబాబు, పొడియం దశరధ్, లక్ష్మీనారాయణ, రమాదేవి, కమల, రాములమ్మ, రత్తమ్మ, చిట్టెమ్మ, అంజి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆశా'లను కార్మికులుగా గుర్తించాలి




శ్రీకాకుళం ప్రతినిధి: ఆశావర్కర్లను కార్మికులుగా గుర్తించాలని ఎపి ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పోశమ్మ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ జిల్లా 5వ మహాసభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్కీమ్‌ల పేరుతో ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులను తీవ్ర శ్రమదోపిడీ చేస్తోందని విమర్శించారు. ఆశావర్కర్లకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్)కు కోత విధించడం అన్యాయమన్నారు. వేతనాలు అం`కొరగా చెల్లిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిపై అధిక పనిభారం మోపుతున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ఆశాలు తీవ్ర పని ఒత్తిడి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలను సచివాలయాలకు అనుసంధానం చేసి అందించాల్సిన సేవల పరిమితిని పెంచడంతో తీవ్ర వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారని చెప్పారు. ఆశాలకు నిర్దిష్ట పని గంటలంటూ ఏమీ లేవని, రాత్రీ పగలనక పనిచేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 60 ఏళ్లు నిండిన ఆశాలను రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ పేరుతో ఇంటికి పంపేస్తోందన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం లేదని విమర్శించారు. ఆశా వర్కర్లను ఉద్యోగులుగా పరిగణించి వారిని అన్నిరకాల సంక్షేమ పథకాలకు అనర్హులను చేయడం సరికాదన్నారు. ఆశాలపై ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం పనిభారం పెంచుతుంటే, మరోవైపు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వేధింపులకు పాల్పడుతున్నారని చెప్పారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించకపోతే దేశ సంపదంతా అదానీ, అంబానీలపరం అవుతుందని చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్మికులను ఆధునిక నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి వారిని బానిసలుగా మార్చాలని చూస్తోందని విమర్శించారు. జిఎస్‌టి భారాలు సామాన్యుల పైనే ఎక్కువ పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు, సామాన్యులపై భారాలు అనే విధంగా కేంద్ర బిజెపి పాలన ఉందని విమర్శించారు. మోడీ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు సంఘటితం కావాలన్నారు. అంతకుముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమణి జెండాను ఆవిష్కరించారు.

# పథకాలను వినియోగించుకోవాలి



చీరాల: రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చీరాల నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకొని జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతరం వార్డులో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ కమిషనర్ ఐసయ్య, 9వ వార్డు కౌన్సిలర్ మల్లెల లలిత, మల్లెల రాజశేఖర్, వార్డు నాయ గొర్రెముచ్చు సోనీ, డేటా విజరు, డేటా రవి, డేటా జోసఫ్, గొర్రెముచ్చు విజరు, జోతుల అశోక్, కాగితాల ఉదరు, మల్లెల రత్న రాజు, కౌన్సిలర్లు స్వాతి, చుక్కా నాగలక్ష్మి, మించాలా సాంబశివరావు, కలవకూరి యానదిరావు, చీమకుర్తి బలకృష్ణ, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, ఎబినేజర్, తోకల అనిల్, కోలా శివ, మహిమూద్, సల్లూరి అనిల్, కట్ట చంద్ర, మల్లీ రామకృష్ణ, కాగితాల ప్రకాష్, డొక్కా ప్రవీణ్, వాసిమల్ల బ్రదర్స్, యాతం క్రాంతి, యాతం మేరీ బాబు, గోలి గంగాధర్, జంగా ప్రేమ్ కుమార్, తేళ్ల రాంబాబు, షేక్ మస్తాన్, గద్దం శ్రీను, చావలి వాసు, కట్ట గంగయ్య, జమ్మి ప్రసాద్ రెడ్డి, పులి హరికృష్ణ, పసుపులేటి కోటయ్య, కత్తుల దుర్గారావు, పలువురు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి



శ్రీకాకుళం:జిల్లావ్యాప్తంగా ధాన్యం నిల్వలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, భవిరి కృష్ణమూర్తి, పొందూరు చంద్రరావు అన్నారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ వినతులను స్వీకరించారు.లక్ష్యాలు పూర్తయ్యాయని చెప్తూ రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయడం లేదని నాయకులు ఫిర్యాదు చేశారు. పెసర, మినుము పంటలు ఉన్నందున చాలామంది నూర్పులు పూర్తి కాలేదన్నారు. ఒడిశా ధాన్యంతో లక్ష్యాలు పూర్తి చేశారని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ పూర్తయిందని మిల్లర్లు ధాన్యం తీసుకోకపోవడంతో పొలంలో ఉన్న ధాన్యాన్ని అడవి పందులు తినేస్తున్నాయని, కొన్నిచోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు గడువు పెట్టకుండా ధాన్యం కొనుగోలు సమయం పెంచాలని, ఏ మండలంలోని ధాన్యాన్ని ఆ మండలంలోని మిల్లుకి పంపాలని కోరారు. జెసి నవీన్ స్పందిస్తూ సమస్య ఉన్న చోట లక్ష్యాన్ని పెంచుతామని హామీనిచ్చారు.రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఉపాధి కూలీల కుటుంబాలకు రూ.25లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం డిమాండ్ చేశారు. ఆమదాలవలస రూరల్ మండలం మండాదిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంబటి సత్తెమ్మ, అమలాపురం గౌరమ్మ, మురువందల పాపమ్మ, కురమా లక్ష్మి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని అన్నారు. వీరి కుటుంబాలకు మానవతా దృక్పథంతో రూ.7.5 లక్షల మేర పరిహారం చెల్లించేందుకు వీలుందని డ్వామా పీడీ కలెక్టర్‌కు వివరించారు.జిల్లాలో ఎస్‌టి ధ్రువీకరణ పత్రాల మంజూరుపై కమిషన్ నడుస్తుండగా కవిటి తహశీల్దార్ ఎస్‌టి ధ్రువపత్రం మంజూరు చేయడాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి ఆక్షేపించారు. కలెక్టర్‌కు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సవర కుమార్, చుక్కరావు, జి.రమణమూర్తి, తదితరులు ఉన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంటకరావు, పాతపట్నం నియోజకవర్గంలోని రైతులు కోరారు. హిరమండలం మండలం ఎం.అవలంగి గ్రామానికి చెందిన బురగపు రాజేశ్వరి ఇల్లు కాలిపోవడంతో 10.40 సెంట్ల భూమి పట్టా కాలిపోయి ందని,నకలు ఇప్పించాలని కోరారు. సుభలై గ్రామానికి చెందిన ఎ.అప్ప న్న తన తండ్రి పేరున 13.5 సెంట్ల భూమి ఉందని, పాస్ పుస్తకం ఉందని, కొందరు స్థలం ఆక్రమించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 193 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్, జెడ్‌పి సిఇఒ వెంకటరామన్, నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జివి.చిట్టిరాజు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఎస్‌ఒ వెంకటరమణ, వ్యవసాయశాఖ జెడి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# 'స్పందన'ను క్షేత్ర స్థాయిలో పరిశీలించండి: కలెక్టర్



బాపట్ల జిల్లా: జిల్లాలో స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే సంబంధిత అధికారులచే వెంటనే విచారణ చేపట్టాలన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అర్ధవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా గురువారం గ్రామాల్లో పర్యటించాలన్నారు. శనివారం గృహ నిర్మాణా లను లేఔట్స్ వారీగా కేటాయించిన అధికారులు జగనన్న లే ఔట్స్ పరిశీలించాలన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు ముఖ ఆధారిత హాజరు యాప్ ద్వారా నూరు శాతం వేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు కలెక్టర్ మునగ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివజ్యోతి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్‌రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్య శాఖ జెడి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పౌర సరఫరాల శాఖ డిఎం శ్రీలక్ష్మి, డిఎస్‌ఒ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్ కేంద్రాలు



కరీంనగర్ :వినియోగదారులు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు మొగ్గుచూపిస్తుండడంతో చార్జింగ్ కేంద్రాల అవసరం ఏర్పడింది. తెలంగాణ పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ(రెడ్కో) రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రా లను, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నది. రెడ్కో వచ్చే రెండేళ్లలో 3 వేలకుపైగా ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ముందుకుసాగుతున్నది. సంస్థ స్వయంగా కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ భాగ స్వామ్యం(పీపీపీ) విధానంలో చార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించింది. కరీంనగర్ జిల్లాలో 18 చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలను గుర్తించి రెడ్కో సంస్థ కలెక్టర్‌కు ఆ స్థలాలను కేటాయించాలని కోరింది. అన్ని పరిస్థితులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ రెడ్కోకు పది స్థలాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ మొదటి గేటు పక్కన 279 గజాల స్థలం, జడ్పీ క్వార్టర్స్‌లోని అయ్యప్పస్వామి టెంపుల్ వద్ద 433 గజాల స్థలం, మార్క్‌ఫెడ్ వద్ద 433 గజాల స్థలం, కలెక్టరేట్ కాంప్లెక్స్ ఎదుట 266 గజాల స్థలం, ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్ సమీపంలో 333 గజాలు, ఆర్టీసీ వర్క్‌షాపు హాస్పిటల్ వద్ద 400 గజాల స్థలాన్ని, జ్యోతినగర్‌లోని మున్సిపల్ పార్కువద్ద 400 గజాలు, సివిల్ హాస్పిటల్ చౌరస్తాలో 644 గజాల స్థలం గల రెండు సైట్లను, కరీంనగర్ బస్టాండ్ సమీపంలో 200 గజాలు, టీబీ హాస్పిటల్ వద్ద 555 గజాల స్థలాన్ని ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కలెక్టర్ రెడ్కో సంస్థకు అనుమతి ఇచ్చారు. పీపీపీ విధానంలో ఈ కేంద్రాల ఏర్పాటుకు కూడా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 450 దరఖాస్తులు వచ్చాయని, అందులో జిల్లాకు చెందినవి కూడా కొన్ని ఉన్నాయని తెలుస్తున్నది. ఒక్కో చార్జింగ్ కేంద్రం ఏర్పాటుకు సుమారు 15 నుంచి 20 లక్షల రూపాయలు అవసరమవుతాయి. జిల్లాలో వచ్చే అక్టోబర్ మాసానికి ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రాలు పనిచేయడం ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని ఏడీవో లక్ష్మికాంతారావు తెలిపారు. చార్జింగ్ కేంద్రాలలో 60 కిలోవాట్ల సామర్థ్యం గల యంత్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా వాహనాలను చార్జింగ్ చేస్తారు. 30 నిమిషాల్లో కారు బ్యాటరీ చార్జింగ్ పూర్తిచేసే అవకాశం ఉంటుంది. ప్రతి యంత్రానికి రెండు చార్జింగ్ గన్స్ ఉండడంతో రెండు కార్లు ఒకేసారి చార్జిం గ్ చేసుకోవచ్చు. జిల్లాలో 416 ఎలక్ట్రిక్ వాహనాలు ఉండగా అందులో 382 మోటార్ సైకిళ్లు, స్కూటర్లు, 9 ట్రాన్స్‌పోర్టు వెహికిల్స్ ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2022–23లో 11,71,944 ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జరిగాయి. వీటిలో 7,20,733 ద్విచక్రవాహనాలు, 3,99,540 త్రిచక్ర వాహనాలు, 33,562 ప్యాసింజర్ కార్లు ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తున్నది. పెట్రోల్ ధర లీటరుకు 110 రూపాయలకు చేరుకోడంతో ప్రజలు కూడా ఎలక్ట్రిక్ వాహనాలవైపు మొగ్గు చూపిస్తున్నారు. రోడ్ టాక్స్ లేకుండా రిజిస్ట్రేషన్లు చేయడం కూడా వినియోగదారులను ఆకర్షిస్తున్నది. ఎలక్ట్రిక్ వాహనాలపై 18 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించడం కూడా వాహనాల వినియోగానికి ప్రోత్సహిస్తున్నది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు రెడ్కో నోడల్ ఏజెన్సీగా ఉంటూ తొలిదశలో లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులకు నెలసరి వాయిదాల సౌకర్యంతో ద్విచక్ర వాహనాలను అందించేందుకు ప్రణాళిక రూపొం దించి ప్రభుత్వ ప్రతిపాదనకు పంపింది. ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన వెంటనే ఉద్యోగులకు వాహనాలను ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# తెరుచుకోని కొనుగోలు కేంద్రాలు..!

మెదక్,: మెదక్ జిల్లాలో వరి కోతలు జోరందుకున్నాయి. కల్లాలన్నీ వడ్ల కుప్పలతో నిండిపోయాయి. కానీ ఇప్పటివరకు కొనుగోళ్లే మొదలు కాలేదు. ఇదిగో.. అదిగో.. అంటూ హడావుడి చేసిన అధికారులు కేంద్రాలను తెరిపించేందుకు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. జిల్లాలో 15 రోజుల క్రితం వరి కోతలు ప్రారంభమైనా ఈ వారంలోనే ఊపందుకున్నాయి. కొనుగోలు కేంద్రాలు తెరుచుకోకపోవడంతో కల్లాలు, ఖాళీ స్థలాలు, రోడ్ల పక్కన... ఇలా ఎక్కడ చూసినా ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. మెదక్ జిల్లాలో ధాన్యం సేకరించడానికి 420 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని అధికారులు ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఏర్పాటు చేసింది మాత్రం ఒక్కటే. పాపన్నపేట మండలం ఎల్లాపూర్‌లో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజర్షిషా ప్రారంభించారు. జిల్లాలో యాసంగిలో 1,98,258 ఎకరాలలో వరి సాగు చేశారు. 4.43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఏప్రిల్ మూడో వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులు, రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. కానీ ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. కొల్చారం, పాపన్నపేట, కౌడిపల్లి మండలాల్లో రైతులు ఇప్పటికే కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు పోశారు.రోడ్లపై ధాన్యం కుప్పలు పోసి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్న రైతాంగం వర్ష సూచనతో ఆందోళనకు గురవుతున్నది. రెండు, మూడు రోజులుగా పగటి వాతావరణం పొడిగా ఉంటున్నా సాయంత్రం పూట మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో రైతులు ఆగమవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండిస్తే వడ్లు చేతికొచ్చిన సమయంలో ప్రకృతి రూపంలో ఎలాంటి నష్టం చూడాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కానీ ఏ ఒక్కటి లేకపోయినా కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంది. ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమను కొలిచే పరికరాలు, గోనెసంచులు, టార్పాలిన్లు, ట్యాబ్‌లు, గోదాములు, ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా వాహనాలు ఉండాలి. ప్రతీ ఏటా టార్పాలిన్లు,




గోనెసంచులు, ధాన్యం తరలించడానికి వాహనాలు సరిపోక ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉండడంతో టార్పాలిన్ల కొరత లేకుండా చూడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వరి కోత పూర్తిచేసి వడ్లు రోడ్ల పక్కన ఆరబోసి కుప్పలుగా చేశాం. కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే విక్రయిద్దామంటే ఇప్పటి వరకు తెరవలేదు. చేతికి వచ్చిన పంట అమ్మకం పూర్తయితే వానాకాలం పంట సాగుకు సిద్ధమవుతాం. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నందున కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలి.వరి కోతలు పూర్తిచేసి కుప్పలు పోసి వారం అవుతున్నది. రోజూ రాత్రి కాగానే వర్షం మొగులు కావడంతో భయమేస్తున్నది. వర్షం వస్తే ధాన్యం మొత్తం తడిసిపోయి నష్టం జరుగుతుంది. ఆరిన ధాన్యాన్ని మళ్లీ ఆరబెట్టడానికి ఎన్ని రోజులు పడుతోందో తెలియదు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే వడ్లను విక్రయిస్తాం.ఇప్పటికే వరి కోతలు ముమ్మరమయ్యాయి. ఈసారి కూడా ధాన్యం బాగా వచ్చే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేస్తున్నాం. అధికారుల నుంచి ఆదేశాలు రాగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం.

## పెరిగిన బంగారం ధరలు..

# పడిపోయిన అమ్మకాలు

మెదక్, : అక్షయ తృతీయ వచ్చిందంటే బంగారు దుకాణాలు కస్టమర్లతో కిటకిటలాడుతాయి. ఆ రోజు బంగారం కొనడం శుభప్రథమని అందరూ నమ్ముతారు. అందుకే ఆ రోజు కొంతైనా బంగారం కొనడానికి ఆసక్తి చూపుతారు. అయితే పసిడి ధరలు ఆకాశాన్ని తాకుతుండడంతో ప్రజలు బంగారం కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. పెరిగిన ధరల వల్ల వ్యాపారాలు కూడా సరిగా సాగడం లేదని స్వర్ణకారులు వాపోతున్నారు. మేలిమి బంగారానికి మెదక్ జిల్లా కేంద్రం పెట్టింది పేరు. ఉమ్మడి జిల్లాలో మెదక్ పట్టణంలో బంగారం నగల వ్యాపారం ఎక్కువగా సాగుతుంది. సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట, తూప్రాన్, చేగుంట, రామాయంపేట, అల్లాదుర్గం, నార్సింగి, నర్సాపూర్ తదితర పట్టణాల నుంచి నిత్యం మెదక్‌లో బంగారం కొనేందుకు అనేక మంది వస్తుంటారు. ఇక పండుగ రోజుల్లో అయితే పెద్దబజార్‌లోని నగల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతుంటాయి. అయితే ఆరు నెలలుగా బంగారం రేటు క్రమేణా పెరుగుతూనే ఉంది. గత దసరాకు తులం బంగారం రూ. 50వేలకు విక్రయించారు. ప్రస్తుతం తులం బంగారం రూ. 61,500 చేరడంతో కొనేందుకు సామాన్యజనం ఆలోచిస్తున్నారు. బంగారం ధరలు పైపైకి వెళ్తుండడంతో కొనుగోలుదారులు కూడా తగ్గుతున్నారని వ్యాపారులు



చెబుతున్నారు. గతంలో పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం అమ్మకాలు బాగుండేవి. రెండేళ్ల లాక్‌డౌన్ ప్రభావంతో అమ్మకాలు పూర్తిగా తగ్గాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 61,500 చేరడంతో జనం కొనేందుకు ముందుకు రావడం లేదు. పెరిగిన ధరల వల్ల తులం కొనేవారు గ్రాము, రెండు గ్రాములతో సరిపెట్టుకుంటున్నారు. ఇంత మొత్తం పెట్టి కొనుగోలు చేయలేని వారు లైట్ వెయిట్ జ్యూవెలరీ పై ఆసక్తి చూపుతున్నారు. అవి కూడా ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకుంటున్నారు.

# మొక్కుబడిగా సమావేశాలు

కరీంనగర్ : నిధుల లేమి, జిల్లాస్థాయి అధికారులు సమావేశాలకు హాజరుకాక పోవడం, సమస్యలు పరిష్కా రానికి నోచుకోకపోవడం తదితర కారణాలతో జడ్పీటీసీలు, ఎంపీపీలు జిల్లా పరిషత్ సమావేశాల పట్ల పెద్దగా ఆసక్తి చూపడం లేదు. జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, సీఈవో ప్రియాంక కర్ణన్ పలుమార్లు జిల్లా అధికారులకు నోటీసులను జారీ చేసినప్పటికీ స్పందన కొరవడింది. ఇక ప్రతి సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణపై సభ్యులతో పాటు జడ్పీ చైర్‌పర్సన్ అసం తృప్తి వ్యక్తం చేస్తున్నా సూపరింటెండెంట్ ఈరోజు గడిస్తే చాలు అనే విధంగా వ్యవహరించడం ఆనవా యితీగా వస్తోంది. జడ్పీ సమావేశమందిరంలో జరిగిన స్థాయీ సంఘ సమావేశాల్లో కూడా మళ్లీ ఇదే రిపీట్ అయ్యాయి. మెజార్టీ ప్రజా ప్రతినిధుల గైర్హాజరు కాగా, అధికారులు మొక్కుబడిగా సమాధానాలు ఇవ్వడంతో సమావేశాలను కానిచ్చేశారు. ఉదయం 10:30 గంటలకు జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జడ్పీ సీఈవో ప్రియాంక, ట్రైనీ కలెక్టర్ లెనిన్, డిప్యూటీ సీఈవో పవన్‌కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. విద్య, వైద్యంపై జరిగిన చర్చ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రధానాసుపత్రిలో అసలేం జరుగుతోంది.. కనీసం సమాచారం ఇవ్వరు. ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ అయిన తన వద్దకు 14 నెలలుగా ఒక్క ఫైల్ రాలేదు, పనులు ఎలా అవుతున్నాయి.. అంటూ ఆసుపత్రి సూపరింటెండెంట్



రత్నమాలపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ అర్పిత విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని తక్షణమే ఆమెను అక్కడి నుంచి బదిలీ చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భీంరెడ్డికి సూచించారు. మైనింగ్‌శాఖ సమీక్షలో జడ్పీకి రావాల్సిన రాయల్టీపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్టిలో ఉంచుకొని తాగునీటికి ఇబ్బం ది లేకుండా చూడాలని, వరిధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇక్కట్లు లేకుండా అన్ని వసతులు ఏర్పాట్లు చేయాలని పలువురు జడ్పీటీసీలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. జడ్పీటీసీలు గీకురు రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, మాచర్ల సౌజన్య, పి బక్కారెడ్డి, పుల్కం అనురాధ, పిట్టల కరుణ, కో–ఆప్షన్ సభ్యులు సాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# బృహత్ ప్రణాళిక ముసాయిదాపై ఆందోళన..



నిర్మల్ :ఇప్పటికీ 30 ఏళ్లు దాటింది. నిబంధనల ప్రకారం 15 ఏళ్లకోసారి మాస్టర్‌ప్లాన్ రివైజ్డ్ చేయాల్సి ఉన్నా.. ఈ విధానం అమలు కాలేదు. పాదతే అమలు అవుతోంది."ప్రస్తుతం జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణ మాస్టర్‌ప్లాన్ ముసాయిదాపై చర్చ జరుగుతోంది. ముసాయిదాలో ప్రతిపాదించిన జోన్లపై కొంతమంది రైతులు, ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దాదాపు వందకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిన్నంటికీ పరిగణలోకి తీసుకుంటామని 'పుర' పాలకులు, అధికారులు స్పష్టం చేస్తున్నా.. వారిలో అయోమయం నెలకొంది. కామారెడ్డి, జగిత్యాల పట్టణాల కొత్త మాస్టర్‌ప్లాన్ ముసాయిదా అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పట్టణంలోని మంజులాపూర్ శివారు ప్రాంతంతోపాటు కంచెరోని చెరువు కింద భూములను పరిశ్రమల జోన్‌గా ప్రతిపాదించారు. ప్రధాన రహదారికి దూరంలో ఉన్న ఈ భూములను పరిశ్రమల జోన్ ఎలా పెడతారంటూ రైతులు వ్యతిరేకించడంతోపాటు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వీటి మార్పు చేయిస్తామని 'పుర' పాలకులు, అధికారులు హామీ ఇచ్చారు. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్ : జిల్లా కేంద్రం శివారు ప్రాంతమై బంగల్‌పేట్ సమీపంలో ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం నివాస, వాణిజ్య భవనాలు, లేఅవుట్లకు అనుమతి ఇవ్వరు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే ఉంటుంది. వాస్తవానికి బంగల్‌పేట్ సమీపంలో ఇళ్లు ఉన్నాయి. దీనికి కొద్ది దూరంలోనే నూతన కలెక్టరేట్ నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఆందోళన చెందుతున్నారు. సిద్ధాపూర్ ప్రాంతంలో సర్వే నెంబర్లు 131 నుంచి 139 వరకు, 146, 171, 172, 173, 225, 229లను ఇందులో చేర్చారు. ఈ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు అయోమయంలో పడ్డారు. ఈ సర్వే నంబర్లను మాస్టర్‌ప్లాన్ నుంచి తొలగించి రెసిడెన్షియల్ జోన్‌గా చేయాలని అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. బంగల్‌పేట్ చెరువు సమీపంలో ప్రతిపాదించారు. ఈ జోన్ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరు. గ్రీన్ జోన్‌గా చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఆ ప్రాంత రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ దరఖాస్తులు అందజేశారు.పట్టణంలోని బంగల్‌పేట్ చెరువు కట్ట కిందిభాగం నుంచి వ్యవసాయ భూముల మీదుగా విశ్వనాథ్‌పేట్‌లోని పాత జాతీయ రహదారి–7 వరకు వంద అడుగుల రోడ్డును మాస్టర్‌ప్లాన్ ముసాయిదాలో ప్రతిపాదించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బంగల్‌పేట్ చెరువు కట్ట మీదుగా విశ్వనాథ్‌పేట్ వరకు ఓ రోడ్డు ఉన్నా.. దానిని వెడల్పు చేయకుండా ప్రతిపాదించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నిస్తున్నారు. గతంలో పట్టణ సమీపంలోని సోఫినగర్, వెంకటాపూర్ శివారు ప్రాంతాలు పరిశ్రమల జోన్ పరిధిలో ఉండటంతో అక్కడ ఇళ్లు, భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త మాస్టర్‌ప్లాన్‌లో రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరుతున్నారు.

# ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలి



రాయికల్: ఈదురు గాలులతో మామిడి రైతులు తీవ్రం గా నష్టపోయారని పెట్టుబడి కూడా చేతి కందని పరిస్థితి నెల కొందని రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు రూ. 50వేల నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.మం డలంలోని మూటపెల్లి, కొత్తపేట, ఒడ్డెరకాలనీ గ్రామాలలో ఈదురు గాలులకు దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీ లించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేం ద్రం రూపొందించిన పంటల భీమా పథకం ఫసల్ భీమా యోజనలో భాగస్వామ్యంకాకపోవడంతో, పంటల బీమా పథకం రూపొందిస్తామ ని నిర్లక్ష్యం వహించడంతో అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతు లకు పరిహారం అందని పరిస్థితి నెలకొందన్నారు. ఈదురు గాలులకు పంటనష్టపోయిన రైతుల వివరాలను సేకరించి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలు పండ్ల తోటలు, కూరగాయలు తోటల పెంపకం ప్రోత్సహించేందుకు జిల్లాలో కేవలం ముగ్గురు మాత్రమే అధికారులు ఉన్నారని ఉద్యానవన ప్రోత్సాహం ఎలా అందుతుందని అన్నారు. గతంలో ఒక్కో మండలాని కి ఒక్కో ఉద్యానవన విస్తరణఅధికారి ఉండేవారని అన్నారు. డ్రిప్పు, స్పింక్లర్లు కేవలం అయిల్‌పామ్‌కే పరిమితమైందని అన్నారు. స్వామి నాథన్ నివేదిక ప్రకారం పెట్టుబడికి రెండింతలు దిగుబడి వస్తేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని అన్నారు. ఈదురు గాలులతో మామి డికాయలు రాలి నష్టపోయిన రైతుకు కనీసం పెట్టుబడి వచ్చే అవకాశం లేదని అన్నారు. పంటల బీమా పథకం రూపొందించడంలో నిర్లక్ష్యం వహించిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రకృతి వైపరీ త్యంతో నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి రూ. 50వేల పరిహా రం అందించాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించడానికే పరిమిత మయ్యారని ధాన్యం తూకం వేయడం ఇంకా ప్రారంభించలేదని అన్నారు. రైతులు ధాన్యంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు చెపుతున్నారు తప్ప ధాన్యం తూకం వెంటనే వేయిస్తాం కోతలు లేకుండా చూస్తాం, రైస్ మిల్లర్లను అదుపు చేస్తామని ఎవరూ చెప్పడం లేదని జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తూకం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న మామిడి, మొక్కజొన్న, నువ్వు, వరి రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. వీరివెంట నాయకులు గోపిరాజరెడ్డి, మహేంధర్‌గౌడ్ ఆయా గ్రామాల రైతులుఉన్నారు.

# అక్రమాలు అనేకం.. కూల్చివేతలు స్వల్పం

మంచిర్యాల:మంచిర్యాల జిల్లాలో లే అవుట్ లేకుండా అనేక వెంచర్లు వెలుస్తున్నాయి. పురపాలక చట్టం 2019లోని 172 (16) ప్రకారం ఇలాంటి కొత్త ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఈ చట్టంలోని నిబంధనలు అడ్డు వస్తుండటంతో అక్రమార్కులు కొత్తదార్లు వెదుకుతున్నారు. ముందుగా రెండు, మూడు గుంటల వ్యవసాయ భూమి కింద వెంచర్లను విడగొట్టి ముందుగా ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత నాలా కింద మార్పు చేసుకుని, మరోసారి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుని టీఎస్ బీపాస్ పోర్టల్ నుంచి అనుమతి కోరుతున్నారు. ఈ తరహాలో మంచిర్యాల, నస్పూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి పురపాలికల పరిధిలోని శివారు గ్రామాల్లో అక్రమ లే అవుట్లు ఏర్పాటవుతున్నాయి. వీటిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయా పురపాలక సంఘాల కమిషనర్లు కొత్తప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదంటూ మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాశారు. దీంతో నాలుగైదు రోజుల కింద నుంచి కొత్త రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. . నస్పూర్ పట్టణంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం నిర్మిస్తుండగా, జిల్లా కోర్టు తదితర ఇతర ముఖ్యమైన భవనాలు ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు. మంచిర్యాల పట్టణశివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు కొరత ఉండటంతో, స్థిరాస్తి వ్యాపారుల కన్ను ప్రధానంగా నస్పూర్‌పైనే ఉంది. నెల, రెండు నెలల వ్యవధిలోనే దాదాపు పదికిపైగా అక్రమ వెంచర్లు వెలిశాయి. అనుమతులు లేకుండా నష్టపోవాల్సి ఉంటుంది. అయినా అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పురపాలికలోని ఒక సర్వే నంబరులో గృహ నిర్మాణం అనుమతి కోసం టీఎస్ బీపాస్‌లో అర్హుడైన ఒక మాజీ కార్మికుడు దరఖాస్తు చేసుకున్నారు.

# పోర్చుగల్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు..

## ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు

లిస్బన్ : బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా ఈ నెల 25 వరకు పోర్చుగల్‌లో పర్యటించనున్నారు. అధికారిక పర్యటనలో భాగంగారాజధాని లిస్బన్‌కు చేరుకున్నారు. పోర్చుగీస్ ఉన్నతాధికారులు, వ్యాపారులతో సమావేశం కానున్నారు. అలాగే ప్రముఖ బ్రెజీలియన్ స్వరకర్త, గాయకుడు చికో బుర్క్ కోసం నిర్వహించనున్న కామోస్ అవార్డు వేడుకలో పాల్గననున్నారు.

పోర్చుగల్‌తో 13 ఒప్పందాలపై సంతకం చేయనున్నారు. రెండు దేశాల అంతరిక్ష సంస్థల మధ్య అవగాహనా ఒప్పందాలతో పాటు భూగర్భశాస్త్రం, మైనింగ్ మరియు విద్యుత్ అంశాల్లో సహకారానికి సంబంధించి ఉన్నాయి. ఫిల్మ్ ఏజన్సీల మధ్య ఆడియో విజువల్ కో– ప్రొడక్షన్‌తో పాటు ఆరోగ్య సంస్థల మధ్య సహకారం కోసం లాటిన్ అమెరికా అతిపెద్ద ఎపిడెమియోలాజికల్ పరిశోధనా సంస్థ ఓస్వాల్డో క్రజ్ ఫౌండేషన్ (ఎఫ్ఐఒసిఆర్‌యుజెడ్) తో ఒప్పందం చేసుకోనున్నారు. విద్యా రంగానికి సంబంధించి.. డ్రైవింగ్ లైసెన్స్‌లపై పరస్పర గుర్తింపు, ప్రాథమిక, సెకండరీ పాఠశాలల డిప్లొమాలకు సంబంధించిన అంశాలు ఉండనున్నాయి. దీంతో యూరోపియన్ దేశాల్లో ఉంటున్న బ్రెజిల్ శరణార్థుల జీవనాన్ని సులభతరం చేయనుంది. పోర్చుగల్ పర్యటన అనంతరం లూలా స్పెయిన్‌కు వెళ్లనున్నారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com